
కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : శనివారం, 20 జూలై 2024
సంపుటి: 14, సంచిక: 106, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## మైక్రోసాప్ట్ సర్వర్‌లలో సమస్యలు

విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం




02

## 22నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

పోలీసు ఉన్నతాధికారులతో స్పీకర్ సమీక్ష 02



# నేడు లష్కర్ బోనాలు

15 లక్షలమంది భక్తులు వస్తారని అంచనా


ఆది,సోమవారాల్లో రెండ్రోజులు బోనాల ఉత్సవాలు

1500 మంది పోలీసులతో బందోబస్తు

మహిళల భద్రత కోసం షీ టీంల గస్తీ

జోగినీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడి



సికింద్రాబాద్ జూలై19 (నిఘా న్యూస్): సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ చెప్పారు. 21,22న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు జరగనున్నాయని తెలిపారు. ఆదివారం మహంకాళి బోనాలు,ఆ తర్వాత రోజు రంగం, అంబారీ కార్యక్రమం ఉంటుందన్నారు. బోనాల జాతర మిగతా2లో..



తెలుగుదేశం వాళ్లు ఎవరినైనా కొట్టొచ్చు, చంపొచ్చా..? వాళ్లు ఏ అరాచకం చేసినా పోలీసులు పట్టించుకోరా..! పోలీసులు తిరిగి బాధితులపైనే కేసులు బనాయిస్తున్నారు: జగన్

# ఏపీలో 45 రోజుల్లో..
# 36 రాజకీయ హత్యలు

తెలుగుదేశం అరాచకాలను నిలిపేందుకు రాష్ట్రపతి పాలన విధించాలి



అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకుంటాం

24న ఎంపిలు, ఎమ్మెల్యేలతో కలసి ఢిల్లీలో ధర్నా

ప్రధాని మోడీని కలిసి అరాచకాలను వివరిస్తా

వినుకొండలో హత్యకు గురైన రషీద్ కుటుంబ సభ్యులకు పరామర్శ

పుంగనూరులో ఎమ్మెల్యే, ఎంపీల పైనా రాళ్లు వేశారు

మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్

## తెలుగుదేశం దాడులపై ప్రేక్షక పాత్ర పోషిస్తున్న పోలీసులు

పల్నాడు జూలై19 (నిఘా న్యూస్): ఏపీలో జరుగుతున్న దాడులపై ప్రధాని నరేంద్ర మోదీని కలుస్తామని వైఎస్ జగన్ సంచలన ప్రకటన చేశారు. అంతేకాదు ఏపీ పరిస్థితులపై 24 బుధవారం ఢిల్లీలో ధర్నా చేస్తామని మాజీ సీఎం ప్రకటించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ధర్నాకు దిగుతామ న్నారు. ఏపీలో అరాచక పాలనకు నిరసనగా ధర్నా నిర్వహిస్తున్నట్లు విరీడియాకు వెల్లడిరచారు. రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేస్తామని జగన్ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో పరిస్థితులు రాష్ట్రపతి పాలనకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. వినుకొండలో హత్యకు గురైన రషీద్ కుటుంబ సభ్యులను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం విరీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చినప్పట్నుంచీ అరాచక పాలన రాజ్యమేలుతోందని ఆరోపించారు. హత్యలు, అరాచకాలు పెచ్చువిరీరాయని షాకింగ్ కామెంట్స్ మిగతా2లో..

## మోడీ గారు... అబద్ధాలు చెప్పడం ఆపివేయండి

ప్రధాని మోడీ నిరుద్యోగం ప్రకటనపై ఖర్గే మండిపాటు



న్యూఢిల్లీ జూలై19 (నిఘా న్యూస్): ఎనిమిది కోట్ల ఉద్యోగాలు సృష్టించామన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోడీ 'ఒకదాని తరువాత ఒకటిగా అబద్ధం చెప్పడం ద్వారా యువత పుండుపై కారం మిగతా2లో..

## హైడ్రా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు


హైడ్రా చైర్మన్‌గా సింఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జూలై19 (నిఘా న్యూస్): ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు,విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్) ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించ నున్నారు. సభ్యులుగా రెవెన్యూ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి ,హైదరాబాద్ మంత్రులు వీరితో పాటు సీఎస్, డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రటరీ జీహెచ్ఎంసీ మేయర్ ఉండనున్నారు. ఈ మేరకు పరభుత్వం ఉత్తర్వులు మిగతా2లో..

## గ్రూప్-2 పరీక్షలు వాయిదా

ఆగస్ట్ నుంచి డిసెంబర్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం



హైదరాబాద్ జూలై19 (నిఘా న్యూస్): గ్రూప్-2 పరీక్షలను తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని మొదట నిర్ణయించగా నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో పరీక్షల తేదీలను మార్చింది. డీఎస్సీ పరీక్షలు జులై 18నుంచి ఆగస్టు 5వరకు ఉండటం వెంటనే గ్రూప్-2 పరీక్షలు ఉండడంతో అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పలు ధర్నాల అనంతరం పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.డిసెంబర్‌లో మిగతా2లో..

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ

2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన

చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈవో భేటీ



అమరావతి జూలై19 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు వేగంగా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రయోజనాల కోసం పలుమార్లు ఢిల్లీ పెద్దలను కలిశారు. అలాగే ఏపీ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తాజాగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ పేరుతో విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వికసిత్ భారత్ తరహాలోనే ఇది ఉండనుంది. దాంట్లో భాగస్వామ్య మయ్యేలా 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రెండ్రోజుల క్రితం ఢల్లీ పర్యటనలో భాగంగా విజన్ డాక్యుమెంటుపై మిగతా2లో..

## స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

ముసాయిదా సిద్ధం చేయాలని సిఎం ఆదేశం



హైదరాబాద్ జూలై19 (నిఘా న్యూస్): ఢిల్లీ, హర్యానా తరహాలో స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముసాయిదా సిద్ధం చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి. సెక్రటేరియేట్ లో స్కిల్ వర్సిటీ అధికారులతో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క సుదీర్ఘంగా చర్చించారు. ముసాయిదాలోని అంశాలపై పలు సూచనలు జారీ చేశారు. యూనివర్సిటీల్లో సర్టిఫికెట్ కోర్సులు, డిప్లొమా కోర్సులకు సంబంధించి, సీఎం, డిప్యూటీ సీఎంలకు వివరించారు అధికారులు. కోర్సుల విషయంలో డిమాండ్ ఎక్కువగా ఉన్న రంగాలపై దృష్టి పెట్టాలన్నారు రేవంత్ రెడ్డి. శిక్షణ పూర్తైన విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి కంపెనీలతో ముందుగానే మాట్లాడాలని సూచించారు. స్కిల్ వర్సిటీ విషయంలో రాజీపడొద్దన్న రేవంత్ పూర్తిస్థాయి ముసాయిదాను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## బిల్కిస్ బానో కేసులో దోషులకు షాక్

బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం



న్యూఢిల్లీ,జూలై19 (నిఘా న్యూస్): బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషుల పిటిషన్‌ను సుప్రీం కొట్టివేసింది. రెమిషన్ వచ్చేవరకు తమకు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా దోషులు సుప్రీంను ఆశ్రయించారు. కాగా అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ పిటిషన్‌ను నిరాకరించింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం దీనిని పూర్తిగా తప్పుడు పిటిషన్‌గా పేర్కొంది. కోర్టులోని ఒక బెంచ్ జారీ చేసిన ఆర్డర్‌పై మరొక బెంచ్ ఎలా అప్పీల్ చేస్తారని ప్రశ్నించింది. కాగా దోషులు రాధేశ్యామ్ భగవాన్‌దాస్ షా, రాజుభాయ్ బాబూలాల్ సోనీ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరగా దానికి బెంచ్ అనుమతించింది. షా మధ్యంతర బెయిల్ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో పెద్దఎత్తున చోటుచేసుకున్న మతపరమైన అల్లర్లలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురు సభ్యులు హత్యకు గురయ్యారు. 5 నెలల మిగతా2లో..

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాల కోసం కార్యాచరణ


అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



హైదరాబాద్, జూలై19 (నిఘా న్యూస్): రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మిగతా2లో..

## నెల్లూరు రొట్టెల పండగకు 5 కోట్లు విడుదల

సిఎం చంద్రబాబు వెల్లడి



నెల్లూరు,జూలై19 (నిఘా న్యూస్): జిల్లాలోని బారాషహీద్ దర్గాలో మూడోరోజు రొట్టెల పండగ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అక్కడికి వచ్చిన భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రొట్టెల పండగకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేడుకల నిర్వహణకు రూ.5 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో విశ్వాసాన్ని నింపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చంద్రబాబు తెలిపారు. దేశంలోని పలు ప్రాంతాల మిగతా2లో..

# గ్రూప్-2 పరీక్షలు వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించనున్న గ్రూప్-2 రాతపరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడిరచనున్నారు. గ్రూప్-2 వాయిదాతో పాటు పోస్టుల సంఖ్య పెంచాలని గత నెల రోజులుగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిరచి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొన్న నిరుద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపి లాఠీలు ఝళిపించారు. ఇటీవలే అశోక్‌నగర్‌లో అర్ధరాత్రి వేళ భారీ నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడిరది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వాయిదాతో పాటు పోస్టులు కూడా పెంచాలని నిరుద్యోగులు




డిమాండ్ చేస్తున్నారు. 2 వేల పోస్టులు అదనంగా పెంచాలని నిరుద్యోగుల డిమాండ్. మరి పోస్టులు పెంచుతారా..? లేదా అనే దానిపై అనుమానం ఉందని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజులుగా

నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిరచి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొన్న నిరుద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపి లాఠీలు ఝళిపించారు.

ఇటీవలే అశోక్‌నగర్‌లో అర్ధరాత్రి వేళ భారీ నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడిరది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వాయిదాతో పాటు పోస్టులు కూడా పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 2 వేల పోస్టులు అదనంగా పెంచాలని నిరుద్యోగుల డిమాండ్. మరి పోస్టులు పెంచుతారా, లేదా అనే దానిపై అనుమానం ఉందని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీలో 45 రోజుల్లో.. 36 రాజకీయ హత్యలు




(మొదటిపేజీ తరువాయి)

చేశారు. రషీద్ హత్యకేసుపై హైకోర్టులో కేసు వేస్తామన్నారు. రాజకీయ కక్షలతోనే రషీద్ హత్య జరిగిందని, అయితే పోలీసులు మాత్రం వ్యక్తిగత కారణాలంటూ క్రియేట్ చేశారని ఆయన మండిపడ్డారు. పుంగనూరులో గురువారం ఎమ్మెల్యే, ఎంపీల పైనా రాళ్లు వేశారని విరీడియాకు వివరించారు.'రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు.. లా అండ్ ఆర్డర్ లేదు. తెలుగుదేశం వాళ్లు ఎవరిన్నైనా కొట్టచ్చు.. చంపొచ్చా..? వాళ్లు ఏ అరాచకం చేసినా పోలీసులు పట్టించుకోరా..? పోలీసులు తిరిగి బాధితులపైనే కేసులు బనాయిస్తున్నారు. 45 రోజుల్లో 36 రాజకీయ హత్యలు జరిగాయి. 45 రోజుల్లో 300కి పైగా జరిగాయి. 560 చోట్ల ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేశారు. 490 కోట్ల మేర ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారు. ఇవికాక వెయ్యికిపైగా దాడులు, దౌర్జన్యాలు జరిగాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్నవి ఇవే. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. టీడీపీ నేతలు దాడులు, హత్యలు చేస్తున్నారు. అందరి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు అని కూటమి సర్కార్‌పై వైఎస్ జగన్ సంచలన ఆరోపణలే చేశారు. రషీద్ హత్య వెనుక పోలీసుల వైఫల్యం ఉందని, పనికి మాలిన కారణాలు చెబుతున్నారని జగన్ మండి పడ్డారు.


## హైడ్రా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు



(మొదటిపేజీ తరువాయి)

జారీ చేసింది. జీహెచ్‌ఎంసీతో పాటు ఓఆర్‌ఆర్ వరకు ఆస్తుల పరిరక్షణ, విపత్తు సంరక్షణపై పనిచేయనుంది హైడ్రా. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా)ను బలమైన వ్యవస్థగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇంతకుముందు ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ విభాగం పేరును హైడ్రాగా మార్చి కీలక బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలను కాపాడుతూ అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టేందుకు హైడ్రా పనిచేస్తుంది. ఈ వింగ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ పరిధిలోనే పని చేస్తుందని తెలిపారు. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, వాటర్ బోర్డు, విజిలెన్స్, ట్రాఫిక్, విద్యుత్, పోలీస్ విభాగాలను సమన్వయం చేసుకుంటూ హైడ్రా పని చేయాలని అందుకు తగ్గట్టు దాని వ్యవస్థాగత నిర్మాణం, విధివిధానాలు ఉండాలని సూచించారు.

## నెల్లూరు రొట్టెల పండగకు 5కోట్లు విడుదల



(మొదటిపేజీ తరువాయి)

నుంచి పెద్ద ఎత్తున లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఇవాళ సీఎం చంద్రబాబు వర్చువల్ సందేశం ఇవ్వనున్నారు. దర్గా, స్వర్ణాల చెరువు ప్రాంతంలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. లక్షలాది మంది భక్తుల రాకతో నెల్లూరు కిటకిటలాడుతోంది. మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు రొట్టెల పండుగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రొట్టెల పండుగని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. నెల్లూరు ప్రతి ఏటా ఐదు రోజుల పాటు ఈ రొట్టెల పండుగ జరుగుతూ ఉంటుంది. ఈ రొట్టెల పండుగకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు హాజరవుతుంటారు. సుమారు 12 లక్షల మంది ఈ పండుగలో పాల్గొనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఇది ముస్లిం పండుగ అయినా కూడా హిందువులు కూడా పెద్ద ఎత్తున హాజరవడం విశేషం. హిందూ, ముస్లింలు కలిసి చేసుకునే ఈ పండగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ ఉంటుంది. ఇక్కడ రొట్టెలు మార్చుకున్నా.. లేదంటే పట్టుకున్నా కూడా కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం.

బారాషాహి దర్గాకు రొట్టెల పండుగకు వచ్చే భక్తులు వివిధ రకాల రొట్టెలను తీసుకుని వస్తారు. ముందుగా రొట్టెలు ఇచ్చి పుచ్చుకునే వారు స్వర్ణాల చెరువులో దిగి అక్కడ పవిత్ర జలాలను తలపై చల్లుకుని ఆ తరువాత వాటిని ఇచ్చి పుచ్చుకుంటారు. ఇక్కడ ఇచ్చి పుచ్చుకునే రొట్టెల్లోనూ పలు రకాలు ఉంటాయి.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ



(మొదటిపేజీ తరువాయి)

నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీతో ముఖ్యమంత్రి మూడు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యంతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ఏపీ విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరచాల్సిన ముఖ్యమైన అంశాలను ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు కలిశారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను నీతి ఆయోగ్‌తో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని సీఎం అన్నారు. పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తాం. అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అనుసంధానం చేస్తాం. రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీపై ఆలోచన చేస్తున్నాం. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తాం. 15శాతం గ్రోత్ రేట్ సాధించడమే ఏపీ లక్ష్యం. అనుకున్న విధంగా గ్రోత్ రేట్ సాధిస్తే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేదల జీవనం మెరుగవుతుంది. సంపద సృష్టి పాలసీలతో 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలి' అని సీఎం వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తాం. అన్ని రంగాల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం చేస్తాం. ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నాం. వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్‌లో రాష్ట్రస్థాయి నుంచి కుటుంబస్థాయి వరకు ప్రణాళికలు రూపొందిస్తాం. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకువస్తాం. అనుకున్న విధంగా గ్రోత్ రేట్ సాధిస్తే తలసరి ఆదాయం కూడా పెరిగి ప్రజల ఆర్థిక స్థితిగతులు మారతాయి. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ముఖ్యంగా పేదరిక నిర్మూలన దిశగా విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేస్తున్నాం. సంపద సృష్టి పాలసీలతో 2047 విజన్ డాక్యుమెంట్ ఉంటుంది అని చెప్పారు.

## 22నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

### పోలీసు ఉన్నతాధికారులతో స్పీకర్ సమీక్ష

**అమరావతి,జూలై19 (నిఘా న్యూస్):** ఈ నెల 22వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై వివిధ శాఖల ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని స్పీకర్ ఆదేశించారు. అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చేలా అధికారులందరూ ప్రిపేర్ కావాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్ జరపాలని నిర్ణయించారు. గవర్నర్ ప్రసంగంతో తొలి రోజు సభ ముగియనుంది. ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. సభలో మూడు అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయనుంది. మద్యం, శాంతి భద్రతలు, ఆర్థిక అంశాలపై సభలోనే శ్వేత పత్రాల విడుదలకు ప్రభుత్వం నిర్ణయించింది.

## బిల్కిస్ బానో కేసులో దోషులకు షాక్

(మొదటిపేజీ తరువాయి)

గర్భిణిగా ఉన్న బానోపై దుండగులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 2008లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 14 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్నవారికి 2022లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దీంతో 2022 ఆగస్టు 15న వారంతా జైలు నుంచి విడుదల య్యారు. దీంతో గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బానో సుప్రీం తలుపు తట్టారు. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ.. వారి విడుదల చెల్లదని జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

## మైక్రోసాఫ్ట్ సర్వర్‌లలో సమస్యలు

**న్యూఢిల్లీ, జూలై19 (నిఘా న్యూస్):** మైక్రోసాఫ్ట్ సర్వర్‌లలో సమస్యల కారణంగా విమాన సేవలు ప్రభావితమయ్యాయి. చాలా కంపెనీల విమానాలు ఎగరలేకపోతున్నాయి. భారతదేశంలో, ఢిల్లీ, ముంబై మరియు బెంగళూరు విమానాశ్రయాలలో విమానాలు షెడ్యూల్ కంటే ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ

సాంకేతిక సమస్యల తర్వాత భారత ప్రభుత్వం మైక్రోసాఫ్ట్‌ను సంప్రదించింది. అనేక దేశాల ప్రభుత్వాలు అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేశాయి. స్పైస్‌జెట్, ఇండిగో,అకాసా ఎయిర్‌లైన్స్ కూడా ఇలాంటి సాంకేతిక సమస్యలను ఉదహరించాయి. ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు సర్వర్ సమస్యల కారణంగా సర్వీసులు నిలిచిపోయాయని చెబుతున్నాయి. తాజాగా ఈ సమస్య పరిష్కారమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సమస్య వల్ల విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ అంశంపై తాజాగా పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు ఓ పత్రికా




ప్రకటన విడుదల చేశారు. అంతరాయం వల్ల ప్రభావితమైన ప్రయాణికులకు నీరు, ఆహారం అందిస్తుందని మంత్రి తెలిపారు.

ప్రయాణికుల పట్ల విమానాశ్రయ అధికారులు, విమానయాన సంస్థలు సానుభూతితో వ్యవహరించాలి. విమాన సర్వీసుల ఆలస్యం కారణంగా ప్రయాణికులకు అదనపు సీటింగ్, వాటర్, ఆహారాన్ని తప్పక అందించాలి. ప్రయాణీకుల సురక్షిత ప్రయాణం కోసం టెక్నికల్ టీమ్ కృషి చేస్తోంది. ఇలాంటి సమయాల్లో ప్రయాణీకుల సహకారం కూడా తప్పకుండా అవసరం. టెక్నికల్ సమస్య, విమాన సర్వీసుల రాకపోకలపై ఎలాంటి అప్‌డేట్ ఉన్నా ప్రయాణీకులకు వెంటనే తెలియజేయాలి. విమానాశ్రయాల్లో ప్రయాణీకుల అవసరాల కోసం అదనపు సిబ్బందిని కూడా ఏర్పాటు చేశాం. మైక్రోసాఫ్ట్ సంస్థతో అధికారులు టచ్‌లోనే ఉన్నారు. వీలైనంత త్వరగా మామూలు పరిస్థితులు నెలకొంటాయని తెలిపారు.

## మోడీ గారు... అబద్ధాలు చెప్పడం ఆపివేయండి

(మొదటిపేజీ తరువాయి)

చల్లుతున్నారని ఖర్గే ఆరోపించారు. గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో ఎనిమిది కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించడం నిరుద్యోగితపై తప్పుడు కథనాలు వ్యాప్తి చేసేవారి నోళ్లు 'మూతపడ్డాయి' అని ప్రధాని మోడీ క్రితం వారం ఉద్ఘాటించిన నేపథ్యంలో ఖర్గే ఈ విమర్శ చేశారు. ఉపాధి కల్పనపై ఆర్‌బిఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను ప్రధాని ఉటంకిస్తూ, ఎన్‌డిఎ ప్రభుత్వం సుస్థిరత, వృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని నొక్కిచెప్పారు.

చిన్న, పెద్ద స్థాయి మదుపరులు ఎన్‌డిఎ మూడవ హయాంను ఎంతో ఉత్సాహంతో



స్వాగతించారని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీజీ ఉద్యోగాలపై ఒకదాని తరువాత ఒకటిగా అబద్దాలు చెబుతూ వీరీరు యువత పుండ్లపై కారం చల్లుతున్నారుని ఖర్గే 'ఎక్స్' పోస్ట్‌లో విమర్శించారు. 'అందుకే ఆర్‌బిఐ ప్రశ్నార్థక డేటాపై మిమ్మల్ని ప్రశ్నించాలని మేము అనుకుంటున్నాం/ వీరీరు పది సంవత్సరాల్లో 20 కోట్ల ఉద్యోగాలు వాగ్దానం చేసి 12 కోట్లకు పైగా ఉద్యోగాలను ఎందుకు ఉపసంహరిహరించారని ఖర్గే తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆర్‌బిఐ నివేదికకు ఆధారమైన ప్రభుత్వ పిఎల్‌ఎఫ్‌ఎస్ డేటా ప్రకారం పని చేసే మహిళల్లో 37 శాతం మందికి వేతనాల చెల్లింపులు జరగలేదన్నది నిజం కాదా అని ఖర్గే అడిగారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండిరగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు పక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో సవిరీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్



రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు,

తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదలైనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండిరగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన 10 పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు పక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేడు లష్కర్ బోనాలు



(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా ఈ సారి నెల రోజుల నుంచి ఏర్పాట్లపై కసరత్తు చేశామని చెప్పారు. మహంకాళి బోనాలకు 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. టెంపుల్ చుట్టూ పక్కల క్యూ లైన్లలో కలిపి మొత్తం 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడిరచారు. మహిళ భద్రత కోసం షీ టీంలు ఏర్పాటు చేశామని తెలిపారు.భక్తుల దర్శనానికి ఆరు క్యూ లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని లైన్లలో ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో రెండు ప్రత్యేక లైన్స్ బోనాలతో వచ్చే వారికి ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన సామాన్య భక్తుల దర్శనం కోసం క్యూ లైన్ ఏర్పాటు చేశాము. మరో రెండు లైన్లు దేవాలయం పాసులు జారీ చేసిన వారికి ఏర్పాటు చేశాం. అమ్మవారికి బోనం సమర్పించేందుకు వచ్చే వారికి ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశాము. బోనం ఎత్తుకొని వచ్చే వారితో పాటు ఐదుగురికి అనుమతి ఉంటుంది. ప్రసాదం కౌంటర్ల కూడా ఈసారి ఎక్కువగా ఏర్పాటు చేశాము. ఎగ్జిట్ పాయింట్ దగ్గర ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశాము. బోనాలకు వచ్చే వారు పోలీసులకు సహకరించాలి. గతేడాదితో పోల్చుకుంటే ఈసారి ఎక్కువ మంది వస్తారని అంచనా వేస్తున్నాము. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు డీసీపీ. భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.10 నుంచి 15 లక్షలు మంది వస్తారని అంచనా. శివ శక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాము. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి. వాళ్లు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం 1:30నుండి 4 గంటల మధ్య వారు రావాలి. శివ శక్తులు, జోగినిలు బాటా నుంచి రావాలి, జంక్షన్ నుంచి నేరుగా టెంపుల్ లోకి రావొచ్చు. ఒక్కో శివ శక్తులకు బోగినిలతో పాటు ఐదుగురికి అనుమతి ఉంటుంది. వారితో గుంపులు గుంపులుగా వస్తారు కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నామని అనినారు. ఈసారి స్థానికుల అభిప్రాయాన్ని పలుమార్లు తీసుకున్న తర్వాతే ఏర్పాట్లు చేశాము. రెండు రోజుల పాటు మా బందోబస్తు ఉంటుంది. ఫలహారం బండ్ల కోసం ఈసారి రిజిస్ట్రేషన్ల పక్రియ పెట్టామని డీసీపీ రష్మి పెరుమాళ్ చెప్పారు.



హైదరాబాద్ పాత బస్తీ లో జరిగే మహాకాళి బోనాల ఉత్సవాలలో పాల్గొనాలని శుక్రవారం బిజెపి నాయకులు ఉప్పోజి బలవంత చారి, దోరేటి ఆనంద్ గుప్తా, దేవర శ్రీనివాస్, సంతోష్ లు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని శామీర్ పేట్ లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

*-ఉప్పల్, జూలై 19 (నిఘా న్యూస్):*

## ఉప్పల్ భగాయత్ లో అక్రమ నిర్మాణం కూల్చివేత



**ఉప్పల్, జూలై 19 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్ ను ఉప్పల్ డిప్యూటీ ఆంజనేయులు ఆదేశాల మేరకు శుక్రవారం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. టౌన్ ప్లానింగ్ ఏసీపి వెంకటరమణ, టి పి ఎస్ సురేష్ ల నేతృత్వంలో ఉప్పల్ భగాయత్‌లో అక్రమంగా నిర్మిస్తున్న షడ్ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఇంటి నిర్మాణదారులు, ప్రజలు జిహెచ్ఎంసి నుండి అనుమతులు తీసుకొని ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని హెచ్చరించారు. ఉప్పల్ భగాయత్ లో అక్రమ నిర్మాణాలను గుర్తించామని వారికి నోటీసులు అందజేశామని తెలిపారు. ఇల్లు నిర్మాణం అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను నేరుగా కలవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## బోనాల ఏర్పాట్లను పరిశీలించిన కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, జూలై 19 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి శంభీపూర్ లోని అమ్మవార్ల ఆలయం వద్ద ఆదివారం బోనాల పండుగ ఉన్నందున ఏర్పాట్లను పర్యవేక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సింగ్ విద్యార్థినుల స్నాతకోత్సవం

### డిగ్రీ విద్యార్థులకు గూగుల్ మెంటార్‌షిప్ ప్రోగ్రాం ప్రారంభం





**హైదరాబాద్, జూలై 19 (నిఘా న్యూస్):** నగరానికి చెందిన మహిళా దక్షతా సమితి, బన్సీలాల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినుల మూడో బ్యాచ్ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేట్లు తమ డిగ్రీ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గౌరవ అతిథులుగా రమేష్ ఎస్ దమానీ, ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ రమేష్ దమానీ, జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ రామ్ విలాస్ సాబూ, ఎండీఎస్ విద్యాసంస్థల ట్రస్టీలు సజ్జన్ కుమార్ గోయెంకా, ప్రకాశ్ గోయెంకా, అమెరికాలోని గూగుల్ డైరెక్టర్ షాలిన్ మాత్రి, మహిళా దక్షతా సమితి కార్యదర్శి అరుణా మలానీ, ఎండీఎస్ విద్యాసంస్థల అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్, నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ సుశీలా పాటిల్ పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థుల కోసం 'గూగుల్ మెంటార్ షిప్' ప్రోగ్రాంను ప్రారంభించడం హర్షణీయం అన్నారు.

## శాకంబరి దేవిగా అమ్మవారి అలంకరణ



**కోరుట్ల, జులై 19 (నిఘా న్యూస్):** ఆషాడ మాసాన్ని పుంస్కరించుకొని వాసవి దేవాలయం లో అమ్మవారి ని శాకాంబరి దేవిగా వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేసి పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో కుంకుమార్చన పూజ జరిపించారు. తర్వాత మహిళ సంఘం ఆధ్వర్యంలో సామూహిక గోరింటాకు ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్, నీలి సంతోష్, బుడికే శ్రీకాంత్,కంతాల భాస్కర్, కోటగిరి శైలజ, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుణమాఫీ పై కాంగ్రెస్ నేతల సంబరాలు

**ఈసీఐఎల్, జూలై 19 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం సాధ్యమని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయడానికి హర్షిస్తూ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈసిఐఎల్ చౌరస్తా లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భాణసంచా పేల్చారు. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీర్ రూ.28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేక పోయారని గుర్తు చేశారు. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు.పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆగస్టులో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను సీఎం రేవంత్ రెడ్డి మభ్యపెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి సీతారాం రెడ్డి కృష్ణ రెడ్డి ఉమేష్ గౌడ్ పోచయ్య గడ్డం యాదగిరి నాచారం హెచ్ బి కాలనీ ,మల్లాపూర్ ,కాప్రా



చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నాగశేషు పోలేపక అంజయ్య, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ కప్పర సాయికిరణ్ గౌడ్ నాగిళ్ల బాల్ రెడ్డి ,ప్రభు నెమలి అనిల్ నూతలకంటి రాజు ,మహేష్ యాదవ్ ,కిషోర్ ఎన్ ఎస్ యు ఐ రాజేష్ అల్లూరియ్య ,పాకాల రాజు శ్రవణ్ గౌడ్ గుర్రాల సంతోష్ రెడ్డి ,విఠల్ నాయక్ లింగం శ్రీకాంత్ రెడ్డి గోపాల్ యాదవ్, శివ భూపాల్ రెడ్డి రమాకాంత్ రెడ్డి, ఉదయ్, సర్ఫరాజ్ బెల్లం శ్రీను సుదర్శన్ పూర్ణ యాదవ్ రాకేష్ యాదవ్ ,పర్వతాలు సర్ఫరాజ్, అనిల్ గుప్తా, అనిల్,భవాని, ఉష, ధనలక్ష్మి సునీత, జెమినీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఆశా వర్కర్ల వినతి పత్రం

**అచ్చంపేట, జూలై 19 (నిఘా న్యూస్):** ఆశా వర్కర్ల డిమాండ్ పరిష్కారం చేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఆశా వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత నాయకురాలు సైదమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం గత ప్రభుత్వము 15 రోజుల సమ్మె హామీలు ఆశా వర్కర్ల 15 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషనర్ కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని స్థానిక ఎమ్మెల్యేకు ఆశా వర్కర్లు వినతిపత్రం అందజేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాలను 18 వేలకు ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలి.ఆశాలకు గత 20 ఏళ్ల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్వీసు నిర్వహిస్తున్న వారికి పరీక్ష పేరుతో తొలగించాలని నిబంధనను ఎత్తివేయాలని వారు కోరారు. గతంలో ఇచ్చినట్టుగానే ఆశా వర్కర్ల వేతనాలు ప్రతినెల ఐదో తారీకు లోపు వారి అకౌంట్లో జమ చేయాలని కోరారు.ఆశా వర్కర్లకు ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇస్తున్న పారితోషికంలో సగం పెన్షన్ రూపంలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనం ఇవ్వాలని,ఆరు నెలలతో కూడిన మెడికల్ సెలవులు కూడా ఇవ్వాలని కోరారు.ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కారం చేయకపోతే చలో హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ లీల, మణెమ్మ,లక్ష్మి,నిర్మల,కల్పన, సుజాత,అలివేల,బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

# నేలపై కూర్చుని విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్





**పీలేరు, జూలై 19 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం, జడ్.పి ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి చెందిన రిజిస్టర్, పాఠశాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, పాఠ్యాంశాల ప్లాన్ రిజిస్టర్ తదితర రిజిస్టర్లను పరిశీలించారు. విధులను సరిగా నిర్వర్తించని ఎంఈఓ పద్మావతికి షోకాస్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం పాఠశాల పిల్లలతో కలిసి ఒక సామాన్యమైన వ్యక్తిలా విద్యార్థులతో నేలపైన కూర్చొని మధ్యాహ్నం భోంచేసి మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించారు. మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేసిన తర్వాత పాఠశాల పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో వసతులు అన్ని బాగున్నాయా లేదా, పాఠాలు బాగా చెబుతున్నారా లేదా, పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉన్నాయా, వంటి ప్రశ్నలను పిల్లల్ని అడగగా పదవ తరగతికి చెందిన యువతేజ, గురు చరణ్ లు తమ పాఠశాలలో పాఠాలు బాగా చెబుతున్నారని, సైన్స్ ల్యాబ్ ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేస్తే తమకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ కు తెలపగా కలెక్టర్ తన నిధుల నుంచి స్కూల్ కి సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, ఏడి ప్రసాద్ బాబు, తహసిల్దార్ మహబూబ్ బాషా, పీలేరు మండల ఎంఈఓ లు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివశంకరయ్య, బోధనా సిబ్బంది రామచంద్రయ్య, శేషాద్రి రెడ్డి, సురేంద్ర రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఖాదర్ భాష, సుదర్శన, స్వర్ణలత, జయ చంద్రారెడ్డి, వసంత కుమారి, అంజిరెడ్డి, నాగ సుబ్బయ్య, వెంకట్రమణారెడ్డి, నాగరాజ రెడ్డి, ద్వారకనాథ్, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

# దత్తప్పగూడెం సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం




**మోత్కూరు, జూలై 19 (నిఘా న్యూస్):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పోరుబాటలో భాగంగా శుక్రవారం దత్తప్పగూడెం గ్రామంలో పలు వార్డులను పరిశీలించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,రహదారులు బురద మాయంగా మారి నడవలేని పరిస్థితి నెలకొందని,డ్రైనేజి లేకపోవడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.పల్లె దావఖానా ఉన్నా సరైన వసతులు లేవని,ప్రభుత్వం వెంటనే గ్రామంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు,డ్రైనేజి నిర్మాణంతో పాటు,పల్లె దావఖానలో కనీస వసతులు కల్పించాలని కోరారు. దత్తప్పగూడెం నుండి పొడిచేడువరకుబిటిరోడ్‌వెయ్యాలని,గ్రామంలోరేషన్‌డీలర్‌ను నియమించడం తో పాటు, గ్రామంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మామిడి కృష్ణా,దడిపల్లి ప్రభాకర్, గొలుసుల విజయ్, అబ్బయ్య, మల్లయ్య, డా.స్వప్న,గంగయ్య,చంద్రయ్య,గొలుసుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

### తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి



**తూప్రాన్, జూలై 19 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలోని పుట్టకోట స్కూల్ లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి, మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ డిసీసెస్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకు రావడంతో వెనువెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రీశైలం గౌడ్, జమాల్పూర్ లక్ష్మీబాయి నార్సోజి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్. కుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు వార్డు ఆఫీసర్లు భాస్కర్, శ్రీకాంత్, దేవరాజు రమేష్, బాబు జవాన్లు వెంకటేష్, వినోద్ లు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 వాయిదా పట్ల హర్షం



**కారేపల్లి, జూలై 19 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ - 2 పరీక్షను వాయిదా వెయ్యడం పట్ల ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 7వ, 8వ తేదీలాల్లో జరగవలసిన ఈ పరీక్షకు నిరోద్యోగ అభ్యర్థులు పరీక్షకు ప్రిపేర్ అయ్యే సమయం తక్కువగా ఉండటంతో ఉద్యోగ సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం అయినందున ఈ పరీక్షను డిసెంబర్ కు వాయిదా వెయ్యడం జరిగిందని అన్నారు. గ్రూప్ -2 లో 783 ఉద్యోగాలకు గాను 5.51 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. అదే విధంగా పోస్టుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**తూప్రాన్, జూలై 19 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని యావపుర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరి రుణమాఫీ చేసిన సందర్భంగా గ్రామంలోని చావిడి వద్ద రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి చిత్రపటానికి గ్రామంలోని రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు యాంజల స్వామి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 హామీలలో 5 పథకాలను అమలుపరిచాడని గ్రామ గ్రామాన రైతుల ముఖాలలో చిరునవ్వు వచ్చిందని ఏ ప్రభుత్వం ఎవ్వరు ఏనాడూ లక్ష వరకు రుణ మాఫీ చేసిన దాఖలాలు లేవని ఈ నిర్ణయం చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాంజల కుమార్, రామస్వామి, మహేష్, బిక్షపతి, నర్సింలు, జగన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**అడ్డగూడూరు, జూలై 19 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో అంగన్వాడి 3 వ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు లొడంగి పద్మ వెంకన్నల కుమారుడు యశ్వంత్‌కు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్ మల్లమ్మ తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మల్లమ్మ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న ఈ సదుపాయాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, తల్లులు పిల్లలు, అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్ ను ఆహ్వానించిన దేవస్థాన సేవా సమితి



**బాగ్ అంబర్ పేట్, జూలై 19 (నిఘా న్యూస్):** ఆషాడ మాసం సందర్భంగా ఈనెల 28వ తేదిన అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల జాతరకు రావాలని మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతురావు ను సేవాసమితి ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవస్థాన సేవా సమితి సలహాదారు కె.దుర్గప్రసాద్ రెడ్డి చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్ వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మన్ గౌడ్ అధ్యక్షుడు వై శంకర్ గౌడ్ ఉపాధ్యక్షుడు రంగం పల్లి రాజు ప్రధానకార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కోశాదికారి గడ్డం శ్రీధర్ గౌడ్, జాయంట్ సెక్రటరి చెంగలి సుధాకర్, అర్గనైజింగ్ సెక్రటరి దొమకొండ కిషోర్, ఫైనాన్స కన్వీనర్ పంజాల గిరిధర్ గౌడ్, సునిల్ గౌడ్ తదితరులు శుక్రవారం విహెచ్ ను కలిసి ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# స్వగ్రామంలో పులివర్తి దంపతులకు ఘన సన్మానం

- తనకు తెలియకుండా తప్పులు జరిగితే క్షమించండి
- నా భర్త పై జరిగిన హత్యాయత్నం కేసులో శిక్ష పడే వరకు పోరాటం
- నా భార్య చేసే న్యాయ పోరాటంలో ల్లప్పుడూ అండగా ఉంటాను : పులివర్తి నాని



**చంద్రగిరి, జూలై 19 (నిఘా న్యూస్):** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్వగ్రామం పులివర్తివారి పల్లిలో స్నేహితులు,కుటుంబ సభ్యులు, సన్నిహితులు, గ్రామస్తులు అందరూ కలిసి ఆత్మీయ సన్మాన సభను శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని'దంపతులను సాదరంగా ఆహ్వానం పలికారు.తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పులివర్తివారిపల్లి గ్రామ వాస్తవ్యులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అఖండ మెజారిటీతో గెలిచిన తర్వాత మొదటిసారిగా తన స్వగ్రామానికి కుటుంబ సమేతంగా చేరుకున్నారు.గ్రామానికి చేరుకున్న పులివర్తి కుటుంబ సభ్యులకు కేరళ వాయిద్యాలతో, మేళ తాళాలతో యువత టపాకాయలు కాలుస్తూ,మహిళలు మంగళహారతులతో,గ్రామస్తులు పూలు జల్లి స్వాగతం పలికారు. పులివర్తి కుటుంబ సభ్యులు గ్రామంలోని వినాయక స్వామికి ముందుగా పూజలు నిర్వహించి తరువాత సత్తెమ్మ తల్లికి కొబ్బరికాయల మొక్కు చెల్లించి,రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన ఒక్కొక్కరిని పేరుపేరునా చిన్ననాటి స్నేహితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యులు,గ్రామస్తులు,మహిళలు ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభకు చేరుకున్నారు. సన్నిహితులు ఒక్కొక్కరుగా పులివర్తి నాని గురించి నాటి స్మృతులను గురించి ప్రసంగించారు.టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ మొదట నన్ను అందరూ తిట్టుకున్నప్పటికీ నేను చేస్తున్న పోరాటంలో న్యాయం ఉందని గ్రహించి ఎంతో మంది నా వెనుక ఉండీ ప్రోత్సహించి మా ఈ విజయానికి కారకులైనారు.ఈ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి నేను సభాముఖంగా శిరసు వంచి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. నా భర్త పై జరిగిన ఘోర సంఘటనను దాడిగా చిత్రీకరిస్తున్నారు కానీ అది వందశాతం హత్యా యత్నం,హత్యాయత్నం కేసులో ముద్దాయిలను పులివర్తి నాని క్షమించిన నేను క్షమించబోనని న్యాయపరంగా వారికి శిక్ష పడే వరకు పోరాటం చేస్తూనే ఉంటానని ఆమె తెలిపారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ నేను చిన్నతనంలో చదివింది ఇక్కడే అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. ఇక్కడ నా చిన్ననాటి స్నేహితులు,నా సన్నిహితులు, మా చిన్నతనంలో తెలిసి తెలియక ఏమైనా తప్పు చేసి మా అమ్మ మందలిస్తే మా పెదనాన్న ఎందుకు వాడిని అరుస్తున్నావు అంటూ నన్ను ఎప్పుడు వెనక వెనకేసుకొచ్చేవారు. ఇలా చెప్పుకుంటూ పోతే నా చిన్ననాటి స్మృతులు ఎన్నో ఉన్నాయి అంటూ చిన్ననాటి స్మృతులను గురించి సభలో అందరితో పంచుకున్నారు.నేను మీ వాడిని మీ కుటుంబ సభ్యులలో ఒకడిని ఇంట గెలిచి రచ్చ గెలవాలి అన్నారు.నేను మన గ్రామం నుంచి అభివృద్ధి ప్రారంభిస్తాను పార్టీలకు అతీతంగా అందరు సహకరించాలని కోరారు.చేయబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.గతంలో ఏదైనా కారణం చేత పొరపాటు జరిగి ఉంటే నేను సరిదిద్దుకుంటానన్నారు. పులివర్తి నాని దంపతులను గ్రామస్తులు సన్మానించారు.గ్రామస్తులు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు.

## పేదలకు వరంగా కల్యాణలక్ష్మి

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, జులై 19 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం పేదలకు వరం లాంటిదని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. కార్యక్రమంలో అధికారులు స్తానిక మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు



**అనంతపురం, జులై 19 (నిఘా న్యూస్):** అనంతపురం పట్టణంలో వినాయక నగర్ చెందిన రమేష్ ఇటీవల కాలంలో అనారోగ్యం బాగా లేక మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు కి తెలిసిన వెంటనే దాతల సహకారంతో బియ్యం ప్యాకెట్ తో పాటు ఒక నెల కి సరిపడే సరుకులు వాటి కుటుంబ సభ్యులకి మృతుడి అమ్మకి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్, రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రమేష్ తల్లి శ్రీలతకు తోడు ఎవరు లేరని ఇలా జరగడం చాలా బాధాకరం రజిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు ద్వారా ఏడు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్,రక్త సంబంధం ట్రైన్ ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ సదానంద కుమార్ నజీర్ తదితరులు పాల్గొన్నారు..

## టిప్పర్ ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**తూప్రాన్, జూలై 19 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని దాతర్ పల్లి పరిధిలో ప్రమాదవశత్తు టిప్పర్ బైక్ ను ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న వ్యక్తి మేకల వెంకటేష్ కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. టి ఎస్. 06 యు సి. 4282 నెంబర్ గల టిప్పర్ మట్టి లోడుతో మల్కాపూర్ నుండి తూప్రాన్ కు వచ్చే క్రమంలో మేకల వెంకటేష్ బైకు పైన తూప్రాన్ నుండి దాతరపల్లికి వస్తుండగా రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ బైకును ఢీ కొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తులు టిప్పర్ ను నడిపే డ్రైవర్ ను ఆరా తీయగా నాగులపల్లికి సంబంధించిన టిప్పర్ గా గుర్తించారు.

## వైభవంగా మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**బండ్లగూడ జాగిర్, జూలై 19 (నిఘా న్యూస్):** కన్నుల పండువగా బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బృందావన్ కాలనీలో శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. గురువారం సాయంత్రం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు శుక్రవారం మధ్యాహ్నం వరకు కొనసాగాయి. మూలా నక్షత్రయుక్త కన్య లగ్న శుభ ముహూర్తం బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేదపండితులు శివరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రములతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని దేవాలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

## కారును ఢీ కొన్న ఆర్టీసీ బస్సు



**అశ్వారావుపేట, జూలై 19 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం నారవారిగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఓవర్ స్పీడ్ కారణంగా రాజమండ్రి వైపు వెళుతున్న కారు ని ఢీకొట్టి అదుపుతప్పి బస్సు రోడ్డు పక్కకు దూసుకు వెళ్ళింది.ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## పెబ్బేరులో ప్లాట్ల బాధితులకు ఎమ్మెల్యే భరోసా



**పెబ్బేరు, జూలై 19 (నిఘా న్యూస్):** పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని 458 సర్వే నెంబర్ లో గత 15 సంవత్సరాల క్రితం కొందరు వ్యాపారులు ప్లాట్ లు వేశారు. అందులో కనకదుర్గ వెంచర్, శ్రీనివాస వెంచర్ లలో 450 మంది ప్లాట్ల యజమానులు ఉన్నారు.కానీ హైద్రాబాద్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ 458 సర్వే నెంబర్ తో పాటు ఇదే రెవెన్యూ పరిధిలోని 545,555 సర్వే నెంబర్ లను కలుపుకొని మొత్తం 13 ఎకరాల 39 గుంటలు మాఫీ ఇనాం అని వనపర్తి ఆర్డిఓకి అప్పీల్ వేశారు.ఇట్టి విషయంలో వనపర్తి ఆర్డీఓ చుట్టూ ప్రక్కల రైతులతో గాని,ప్లాట్ యజమానులతో గాని సమగ్ర విచారణ చేయకుండా తూతూ మంత్రంగా విచారణ జరిపి హైదరాబాద్ వాసులకు ఇట్టి భూమి చెందే విదముగా ఆక్యూపెన్సి రైట్ సర్టిఫికెట్ ఇంప్లిమెంటేషన్ కోసం స్థానిక తహసిల్దార్ కు ఇచ్చారు.విషయం తెలుసుకున్న ప్లాట్ ల యజమానులు రైతులు విచారణ జరపకుండా వేరే వారికి భూములు అప్పజెప్పడంపై తీవ్ర నిరసన తెలుపుతూ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు.ఇంప్లిమెంటేషన్ అప్పాజెప్పా లని కోరుతూ,మాకు అన్యాయం జరగకుండా మా ప్లాట్ లు, భూములు మాకే దక్కాలని కోరుతూ శుక్రవారం పెబ్బేరులో అభివృద్ధి కార్యక్రమాల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి వెంచర్ దగ్గర నుంచి 100 మంది బాధితులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కె.కిరణ్ కుమార్ గౌడ్,పరుశరాముడు. మైబు,శివారెడ్డి, ఎల్లస్వామి,వెంకటేష్, నాగేశ్వర్ రెడ్డి,నిజాముద్దీన్, సర్వేష్, వెంకట్రాములు. పాట్ల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి బదులు.. రైతును యూనిట్ గా తీసుకొని రుణమాఫీ చేయాలి

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్



**హన్మకొండ, జూలై 19 (నిఘా న్యూస్):** రైతు రుణమాఫీ పథకానికి ఆంక్షలు,పరిమితులు ఎత్తివేసి రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం మేరకు రైతుల రుణాలను మాఫీ చేయడానికి స్వాగతిస్తున్నామని, అదే సందర్భంలో వివిధ రకాల కారణాలను చూపుతూ కొందరికే రుణ మాపిని వర్తింప చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కుటుంబాన్ని యూనిట్ గా కాకుండా రైతుల యూనిట్ గా తీసుకొని రైతులందరి రుణాలను ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని తేదీలతో సంబంధం లేకుండా 2018 కంటే ముందు తీసుకున్న అందరూ రైతుల రుణాలను మాఫీ చేయాలని కోరారు. రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధనను తొలగించి రైతులందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు మోరే ఐలయ్య, పోలేపాక ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



### మధిర పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ మధు

**మధిర, జులై 19 (నిఘా న్యూస్):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ మధు కోరారు.శుక్రవారం మధిర శివాలయం వద్ద పొంగి ప్రవహిస్తున్న వైరా నదిని మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్ల తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు,నదులు పొంగి ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు.ప్రజలు చేపల వేటకు నదులు వద్దకు వెళ్ళవద్దన్నారు.యువత రీల్స్ చేసేందుకు నదులు వద్దకు, వాగులు వద్దకు వెళ్లటాన్ని నిషేధించినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎక్కడైనా వాగులు నదులు పొంగితే వెంటనే స్థానిక పోలీసులు గాని 100 గాని సమాచారం అందిస్తే తక్షణమే పోలీసు సిబ్బంది వస్తారని ఆయన తెలిపారు.మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా మాట్లాడుతూ శిధిలావస్థకు చేరిన గృహాల్లో ప్రజలు ఎవరు ఉండొద్దన్నారు.వర్షాలకు గోడలు నాని కూలే ప్రమాదం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పట్టణంలో 21 గృహాలను కుల్చాలని నోటీసులు అందించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోన ధని కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్, ఎర్రగుంట రమేష్,సిద్ధంశెట్టి సందీప్ పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ లోని సత్య నగర్ లో శుక్రవారం నిర్వహించిన అమ్మ మాట- అంగన్ వాడి బాట కార్యక్రమంలో కార్పొరేటర్ వై. అమృత పాల్గొన్నారు. తల్లిదండ్రులు, చిన్నారుల్లో చైతన్యం కలిగించడానికి నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లతో కలిసి కార్పొరేటర్ పాల్గొన్నారు.

*-నల్లకుంట, జూలై 19 (నిఘా న్యూస్):*

## బిజెపి మతతత్వ రాజకీయాల పట్టు సడలింది





- పాలకుల మాటలకు చేతలకు పొంతన ఉండటం లేదు
- యువజన సమాఖ్య మాజీ జిల్లా అధ్యక్షులు జి.చంద్రశేఖర్

**కడప, జూలై 19 (నిఘా న్యూస్):** బద్వేల్ స్థానిక మార్కెట్ యార్డ్ వెనుక ఉన్న సుందరయ్య భవనం నందు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా జిల్లా వర్క్ షాప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని అధ్యక్షతన జరిగింది. మాజీ కడప జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు జి.చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ దేశంలో 2024 ఎన్నికల్లో మూడవ దఫా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మతతత్వ రాజకీయాలకు పట్టు సడలిందని, మిత్రపక్షాలైన బాబు, నితీష్ ల పైన ఆధారపడి అధికారంలోకి వచ్చిందని, బిజెపి సొంత బలం 2019 పార్లమెంట్లో సంఖ్యా బలం 303 ఉంటే, 2024 నాటికి 240కి పడిపోయిందని, బిజెపి సిట్టింగ్ సీట్లు 63 ఓడిందని, ప్రజలు దేశంలో బలమైన ప్రతిపక్షాలకు అవకాశం కల్పించారన్నారు. బిజెపి మోడీ పొలిటికల్ గ్రాఫ్ క్రమంగా తగ్గి బలహీనపడుతోందని అనడానికి అయోధ్యలో బిజెపి ఓడిపోవడం, వారణాసిలో బిజెపి మెజార్టీ తగ్గడం రుజువు అన్నారు. యువత అవకాశవాద, తప్పుడు ధోరణుల వైపు వెళ్ళకుండా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు మాదన విజయ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.చిన్ని, వి.శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, డేవిడ్, జిల్లా సహాయ కార్యదర్శిలు తులసి, అంజి, జిల్లా కమిటీ సభ్యులు విజయ, విశ్వనాథ్, మహేష్, మహిళా కన్వీనర్ గురుదేవి, లక్ష్మీదేవి మరియు జిల్లాలోని వివిధ ప్రాంతాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



**ముసారాంబాగ్, జూలై 19 (నిఘా న్యూస్):** ముసారాంబాగ్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బిజెపి కార్పొరేటర్ అరుణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. బోనాల జాతర నేపథ్యంలో త్వరగా పనులు పూర్తి చేసి స్థానికులకు అందుబాటులో తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోస్గి మండలంలో కలెక్టర్ పర్యటన



**నారాయణపేట, జులై 19 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం జిల్లాలోని కోస్గి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆమె గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న రోగులు, గర్భిణీలతో మాట్లాడి అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలతో ఉన్న మాత శిశు సంరక్షణ కార్డులను పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కేంద్రంలోని స్త్రీల వార్డులో మంచాలపై బెడ్ షీట్లు లేకపోవడం, వార్డు అంతా అపరిశుభ్రంగా ఉండడం చూసిన కలెక్టర్ అక్కడి మెడికల్ ఆఫీసర్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి అవసరమైన మందులు ఉన్నాయా లేదా అని అడిగి ఏఏమందులుఅవసరమో ఇండెంట్ రాసి ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి ఎంపీడీవో జయలక్ష్మి, గుండుమల్ తహాసిల్దార్ భాస్కర స్వామి, పి ఆర్ ఏ ఈ విలోక్, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మడత వెంకట్ గౌడ్





**ఇల్లందు, జులై 19 (నిఘా న్యూస్):** ఇల్లందు మండల సీనియర్ రిపోర్టర్ గుండె సమస్యతో స్టంట్ వేసుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సూర్ణపాక శోభన్ ను పరామర్శించి వారి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇల్లందు పట్టణ ఎనిమిదో వార్డు కు చెందిన ఓల్డ్ ఆర్కే పాన్ షాప్ యజమాని భోగ సారయ్య ఆరోగ్య విషయమై ఆస్పత్రి నుండి ఇంటికి వచ్చిన వారిని మరియు 19 వ వార్డు యువ నాయకులు ఏక్తా హౌస్ టీం సభ్యుడు స్వామి నాయక్ కుమారుడికి గత కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ అయి కాల్ ఫ్రాక్చర్ అవడంతో వారి కుమారుడి ఆరోగ్య పరిస్థితులు అడిగి పలు కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్ మాజీ చైర్మన్ మడత వెంకట్ గౌడ్. ఈ కార్యక్రమంలో తులసి రామ్ బాణాల శ్రీనివాస్ మామిడి శివ మున్నాప్ రాజేష్ శేఖర్ పాలడుగు శేఖర్ విక్కీ రాయల్ హెయిర్ స్టైల్ కంది సదానందం సాజిద్ జలాల్ గోపి విన్ను తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో.. పునరావాసానికి ఏర్పాట్లు చేయండి

### మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు



**ఖమ్మం, జులై 19 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా అధికారులకు తెలియజేయాలని, ఏ సమయంలో ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి అక్కడికి చేర్చాలని, అలాగే పునరావాస కేంద్రాల్లో వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.

## మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు



**నారాయణపేట, జులై 19 (నిఘా న్యూస్):** జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి పట్టణాలలో అనువైన భవనాలను గుర్తించాలని కలెక్టర్ మాయాంక్ మిత్తల్ ఆదేశం. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ కమిషనర్లు, మెప్మా ఈడీఎంసి, టీఎంసీ, సీవోలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరులతో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీ కేంద్రాలలో వీలైనంత త్వరగా మహిళా శక్తి క్యాంటీన్ల ను ప్రారంభించాలని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమాలలో క్యాంటీన్లతో పాటు మీ-సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజర్లు, ఫుడ్ ప్రాసెసింగ్, క్యాటరింగ్ సర్వీస్ లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాలను ప్రారంభించడానికి స్తలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో నారాయణ పేట మున్సిపల్ కమిషనర్ సునీత, మక్తల్ కమిషనర్ భోగేశ్వర్, కోస్గి మున్సిపల్ కమిషనర్ శశిధర్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు నాయక్, మెప్మా అధికారులు లక్ష్మి, రాజు పాల్గొన్నారు.

# స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు




ఇదెక్కడి న్యాయం అంటున్న కార్మిక సంఘాలు

**శ్రీకాళహస్తి, జులై 19 (నిఘా న్యూస్):** ప్రతి పక్షంలో ఉన్నప్పుడు స్కీం వర్కర్లకు అండగా ఉన్నారు. అధికారంలోకి రాగానే రాజకీయ వేధింపులు మొదలు పెట్టారు. ఇదెక్కడి న్యాయమంటూ కూటమి ప్రభుత్వ తీరును సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఎండగట్టారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శుక్రవారం కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతూ హక్కుల సాధన కోసం గత వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్కీం వర్కర్లుగా పని చేస్తున్న అంగనవాడీలు, ఆశాలు, సంఘమిత్రలు, క్షేత్ర సహాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ ఆయాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పుడు అప్పటి ప్రతిపక్ష పార్టీలు అండగా నిలిచాయని తెలిపారు. ఆ క్రమంలో తాము అధికారంలోకి వస్తే మీపై రాజకీయ వేధింపులు ఉండవనీ, మీ హక్కులన్నిటినీ తీరుస్తామంటూ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక స్కీం వర్కర్లపై యథావిధిగా రాజకీయ వేధింపులు షురూ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కొన్నిచోట్ల కూటమి నేతలు నేరుగా స్కీం వర్కర్ల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా రాజీనామాలు చేయాలనీ, లేకుంటే తగిన పర్యావసనాలు చవిచూడాల్సి వస్తుందంటూ బెదిరించి వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో అలా.. అధికారంలో ఇలా స్కీం వర్కర్లతో వ్యవహరించడం సహేతుకం కాదన్నారు. ఇకనైనా స్కీమ్ వర్కర్లపై అధికార పార్టీ రాజకీయ ఒత్తిళ్ళు మానుకోవాలనీ, లేకుంటే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, ఏఐటియుసి శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి వైఎస్ మణి, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులు నిబంధనలు పాటించాలి



శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి

**శ్రీకాళహస్తి, జులై 19 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్తపేట శ్రీరామ కళ్యాణమండపంలో శ్రీకాళహస్తిలోని కెమిస్ట్, డ్రగ్గిస్ట్, మెడికల్ షాప్ యాజమానులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి పాల్గొని మెడికల్ షాప్ యాజమానులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ సెక్రెటరీ రాము, శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు కమిటీ సభ్యులు, గౌరవ అధ్యక్షులు అమర జనార్ధన్, నంద పట్టణంలోని మెడికల్ షాప్ యాజమానులు కెమిస్ట్రీలు పాల్గొన్నారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ పట్నంలోని ప్రతి మెడికల్ షాప్ యాజమానులు రాష్ట్ర ప్రభుత్వ విధి విధానాలకు అనుగుణంగా షాపులు నడపాలని తెలిపారు. అలాగే డ్రగ్ లైసెన్స్, ఫార్మసీస్ట్ సర్టిఫికెట్ షాప్ నందు బహిరంగ ప్రదర్శన చేయాలని తెలిపారు. బిల్ బుక్, షెడ్యూల్-హెచ్ రిజిస్టర్ ప్రతి ఒక్కరు తప్పక వాడాలని తెలిపారు. గడువు ముగిసిన మందులు వేయుటకు ప్రత్యేక బాక్స్ ఉంచాలని తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్ కచ్చితంగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రజలకు ఇవ్వకూడదని తెలిపారు.

# రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జిబి శ్యామ్ రావు



**నల్లకుంట, జులై 19 (నిఘా న్యూస్):** స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏకకాలంలో రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జిబి శ్యామ్ రావు కొనియాడారు. శుక్రవారం తిలక్ నగర్ లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 75 లక్షల రైతుల కుటుంబాల కన్నీళ్లు తుడవడానికి సీఎం రేవంత్ రెడ్డి కంకణ బద్దులై అయి వున్నారనిపేర్కొన్నారు. ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారని తెలిపారు. రైతు రుణమాఫీ చరిత్రలో సువర్ణ అధ్యయనం కానున్నదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ రెండుసార్లు సీఎం అయినా కానీ రైతులకు మేలు చేయలేదని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నాశనం చేశారని ఆరోపించారు. కెసిఆర్ రైతులను మోసంచేస్తే, అలాంటి రైతుల కన్నీళ్లను తుడవటానికి సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వచ్చారన్నారు. రాజకీయ లబ్ధి కోసం రైతులను,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టిందని, కానీ నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 31 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రజల మన్నలను పొందినదని తెలిపారు.

# జాడలేని వానలు.. చుక్క నీరు లేని వాగులు



- చినుకులే తప్ప పెద్ద వానలు లేవు....
- ముదిరిపోతున్న నార్లు..
- ఆకాశం వైపు అన్నదాతల ఎదురుచూపులు...
- ఆందోళనలో రైతాంగం...

**ముస్తాబాద్, జులై 19 (నిఘా న్యూస్):** వానమ్మా..రావమ్మా..అంటూ వానల కోసం రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. వర్షాలు మురిపిస్తాయి అనుకుంటే అసలు వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఆశించిన మేర వర్షాలు కురవడం లేదు.జూన్ లో కురవాల్సిన వానలు జులై మూడో వారమైనా ఆశించిన మేరకు కురవడం లేదు.తొలకరి జల్లులకు పత్తి మొక్కజొన్న అక్కడక్కడా విత్తుకున్నారు. వర్షాలు లేక మొక్కలు వాడిపోతున్నాయి. నారుమడులు సిద్ధం చేసుకున్నారు. బోరు బావుల దగ్గర నార్లు పొసుకోవడంతో నార్లు ముదిరిపోతున్నాయి. వానలు సరైన సమయంలో కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బోరు బావులలో నీరు లేక వరి నాట్లు ప్రారంభం కాలేదు. గంభీరావుపేట ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ మండలాలకు సాగునీటికి జీవనాధారం ఎగువ మానేరు జలాశయం. ప్రస్తుతం జలాశయంలో నీటిమట్టం అడుగంటి పోవడంతో బోరు బావులలో నీరుసరిగా రావడం లేదు. చెరువుల కుంటలు ఎండిపోయాయి. వానలు సకాలంలో కురవకపోవడంతో రైతులు వరి సాగు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. దుక్కులు దున్నుకొని వానల కోసం రైతులు దిక్కులు చూస్తున్నారు. వానలు కురుస్తాయా లేదా అని అన్నదాతలు ఎదురు చూస్తున్నారు.

### వానలు కురిస్తేనే పంటలు పండేది...



గతేడాది ఇప్పటికే పొలం పనులు ప్రారంభించాం. సకాలంలో వానలు కురిస్తేనే పంటలు బాగా పండుతాయి. వానాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న వానలు లేకపోవడం వల్ల అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. వానల కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తున్నాం. ఇప్పటికే వానలు పడటం చాలా ఆలస్యమైంది. వరుణ దేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించాలి. పంటలు సమృద్ధిగా పండించాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆశిస్తున్నాం.

-బొల్లె హరిబాబు రైతు,పోతుగల్

### వానలు లేక నార్లు ముదిరి పోతున్నాయి



నాకు మూడు ఎకరాల భూమి ఉంది ఎల్లమ్మ వాగు నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తాను జూన్ లో పడే వానలు జులైలో వానలు పడకపోవడంతో నార్లు ముదిరిపోతున్నాయి. వానల కోసం ఎదురు చూస్తున్నాం. ఇప్పటికే వానలు పడడం ఆలస్యమైంది.వరుణ దేవుడు కరుణించి వానలు కురిస్తే పంటలు బాగా పండుతాయి. వ్యవసాయమే మా జీవనాధారం.

-హనుమంతు, రైతు పోతుగల్

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, జులై 19 (నిఘా న్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.దీనిలో భాగంగా రెండో వార్డుకు చెందిన బాణాల విజయ కు కళ్యాణ లక్ష్మి చెక్కును ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు రెండో వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి ఇల్లందు డిఎస్పి చంద్రబాను ఎమ్మార్వో రవికుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## అమీర్పేటలో బొడ్రాయి ఉత్సవం



**మహేశ్వరం, జులై 19 (నిఘా న్యూస్):** మహేశ్వరం మండల పరిధిలోని అమీర్పేట గ్రామంలో బొడ్రాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రచంద్ర మోహన్ తెలిపారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ని కలిసి బొడ్రాయి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర చంద్రమోహన్ మాట్లాడుతూ ఈనెల 21న బొడ్రాయి ఏర్పాటు సాయంత్రం సాయంత్రం బోనాలు, 22న పోచమ్మ అమ్మవారికి, 23న సాయంత్రం ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు తీస్తున్నట్లు తెలిపారు. తప్పనిసరిగా రావాలని కోరారు. నాయకులు సాంబ మల్లేష, గోల్కొండ శ్రీనివాస్ జయంత్ పాల్గొన్నారు.

## అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన తీగల విక్రమ్ రెడ్డి

### జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్



**పహాడీషరీఫ్, జులై 20 (నిఘా న్యూస్):** అధర్మం యుద్ధంలో ధర్మం గెలుస్తుంది అనడానికి తీగల విక్రమ్ రెడ్డి విజయం నిదర్శనమని జల్ పల్లి మున్సిపాలిటీ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో తీగల విక్రమ్ రెడ్డి విజయం సాధించారు. శుక్రవారం డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో గెలుస్తామని బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఆటలకు చెక్ పడిందన్నారు. అధర్మంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ధర్మబద్ధంగా విజయం సాధించారు. విజయ సాధించిన తీగల విక్రం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## సంఘ మిత్ర డిగ్రీ కాలేజిలో ఫేర్ వెల్ డే సెలెబ్రేషన్స్



**కూకట్ పల్లి, జులై 19 (నిఘా న్యూస్):** సంఘమిత్ర డిగ్రీ కళాశాల ఫరెవెల్ డే వేడుకలు అశోక గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ ఫెరెవెల్ డే సెలెబ్రేషన్స్ కు ముఖ్య అతిధిగా కళాశాల చైర్మన్ డా.కొరదల నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు అందరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అని కోరుకున్నాడు. ఉన్నత ఉద్యోగాలు సాధించి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని, కన్న తల్లితండ్రలకు విద్య చెప్పిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు అందరూ ప్రభుత్వ ఉద్యోగం కోసం గట్టిగా కష్టపడి చదివి ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, కె.వి లావణ్య, ఆర్గనైజషన్ డీన్ వి.మోనికా, ప్రిన్సిపల్ మీరావల్లి, వైస్ ప్రిన్సిపాల్ నరేష్, లాల్వని, స్టూడెంట్స్ డీన్, రాధికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి చిన్నారుల మృతి



**దమ్మపేట, జులై 19 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం జమేదారు బంజర్లో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపాటుకు ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. జమేదారు బంజర్ గ్రామానికి చెందిన బొర్రా సిద్దు (15), బొర్రా చందు (11) అన్నదమ్ములు తల్లితండ్రులతో కలిసి గ్రామంలోని పుల్లయ్య చెరువు వద్ద పొలానికి వెళ్లారు. భారీ వర్షానికి పొలంలో పిడుగు పడటంతో చిన్నారులు ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, జూలై 19 (నిఘా న్యూస్):** మన ఊరు మన ఎమ్మెల్యే పల్లె బాట కార్యక్రమంలో భాగంగా కొడకండ్ల మండలం లో అధికారులతో కలిసి పర్యటించి ప్రజాల వద్ద నుండి దరకస్తులు స్వీకరించిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించి పిల్లలకు అన్ని విధాలా సౌకర్యాలు అందేలా చూడాలని కోరారు. అదేవిదంగా శిథలావస్థలో ఉన్న ఇండ్లను రోడ్లను సైడ్ కాలువలను అధికారులతో పరిశీలించి గ్రామంలో ఉన్న పలు సమస్యలపై అరా తీశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రేగుల గ్రామంలో అధికారులు నాయకులతో కలిసి గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలపడంతో స్థానిక అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు. ఏ సమస్యలైనా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధింత శాకాల అధికారులు, స్థానికులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు మండల పార్టీ ముఖ్యనాయకులు, యువజన నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కింజారపు మంత్రులకు పౌర సన్మానం

## రాష్ట్ర మంత్రి కె.అచ్చన్నాయుడు,కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు పౌర సన్మానం



**శ్రీకాకుళం, జూలై 19 (నిఘా న్యూస్):** బోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తమ అభిమాన నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ,ఆట పాటలతో గజ మాలతో ఘనంగా పౌర సన్మానం చేశారు.శుక్రవారం మధ్యాహ్నం టెక్కలి జాతీయ రహదారి జగతి మెట్ట నుండి ఆర్టీసీ కాంప్లెక్స్, ఇందిరా గాంధీ జంక్షన్, అంబేద్కర్ జంక్షన్,పాత బస్టాండు మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణకు ర్యాలీగా చేరుకున్నారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి శుక్రవారం సాయంత్రం టెక్కలిలో పౌర సన్మానం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న శుభ సందర్భంగా భారీ అభిమానుల మధ్య సన్మాన కార్యక్రమం కోలాహలంగా జరిగింది.వేలాది మంది ప్రజల సమక్షంలో పార్టీ నాయకులు కార్యకర్తల కేరింతల మధ్య బాబాయ్, అబ్బాయ్ లకు గజమాలతో ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ లక్ష్యమని కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు, పార్టీ కార్యకర్తల ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల రుణం తీర్చుకుంటామని బాబాయ్, అబ్బాయ్ ప్రజలకు మాట ఇచ్చారు.

# రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం



## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్.వంశీకృష్ణ

**అచ్చంపేట, జూలై 19 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రెండు రుణమాఫీ ఏకకాలంలో చేసినందుకు రైతుల ప్రజల పక్షాన అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఎడ్ల బండి ర్యాలీతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా 6 గ్యారంటీలు అమలు చేస్తామని సోనియ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికలలో రైతులకు చెప్పడం జరిగింది. 2 లక్షల రుణమాఫీ చరిత్రత్మకం తెలంగాణ లో అని వారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎకకాలంలో రుణమాఫీ అవుతున్నందుకు పాలాభిషేకలతో ఉప్పొంగిపోయారు. అచ్చంపేట నియోజకవర్గం రైతులు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గార్ల పాటి శ్రీనివాసులు,అంతటి మల్లేష్, కాశన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్న కోడూరులో రుణమాఫీ సంబరాలు



## సీఎం,మంత్రుల చిత్రపటానికి క్షిరాభిషేకం

**సిద్దిపేట, జూలై 19 (నిఘా న్యూస్):** దేశ చరిత్రలో ఏకకాల, రెండు లక్షల రుణమాఫీ చేసి అన్నదాతల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి అని ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బంక చిరంజీవి యాదవ్ అన్నారు. పంట రుణమాఫీ సంబరాల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు పల్లె బాల్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో పాటు పలు మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామిల్లో ఒక్కటొక్కటిగా నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేస్తున్నారు. అడుగులను చూసి జీర్ణించుకోలేని కొంతమందికి చెంపపెట్టులా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగానే ప్రజా బంధువై నిలిచి రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికె దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టు కోవడమే కాంగ్రెస్ పార్టీ నైజం అని, గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఇతర రాష్టలకు ఆదర్శంగా నిలిచే విదంగా దృష్టిని ఆకర్షించేలా చేసి రైతు రుణమాఫీ పథకానికి మొత్తం ముప్పై ఒక్క వెయ్యి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల రైతు కుటుంబాలకు రుణ విముక్తి పొందేలా చేశారని అన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా మొత్తం భవిష్యత్తులో వచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాలలో నేరుగా రైతు రుణమాఫీ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. చరిత్రలో ఎన్నడూ ఎరగని విదంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ఒక కాంగ్రెస్ పాలనలో సుసాధ్యమైతుందని, కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీగా ఇప్పటికైనా తెలుసుకోవాలని అన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. రేవంత్ పాలన రైతన్నల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని అర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మ్యాకల పోచమల్లు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మిట్టపల్లి కనకరాజు, కాంగ్రెస్ ఫిషర్ మెన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు,ఎన్ఎస్ యూఐ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి మహేష్, నాయకులు సామల రాజేశం, ఎండి.బాబుమియా కంకటి రాములు,రైతులు పాల్గొన్నారు.



సీనియర్ ఫోటోగ్రాఫర్ సూరజ్ పాసి సతీమణి చందా పాసి అనారోగ్యంతో ఖమ్మం ఆస్పత్రిలో మృతి చెందారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ వారి పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు.

*-ఇల్లందు, జూలై 19 (నిఘా న్యూస్):*

## ఎల్ఐసి ఏజెంట్ మృతి

## లియాఫి నాయకుల ఆర్థిక సాయం



**పెబ్బేరు, జూలై 19 (నిఘా న్యూస్):** వనపర్తి బ్రాంచ్ కు చెందిన ఎల్ఐసి ఏజెంట్ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందడంతో వనపర్తి బ్రాంచ్ లియాఫి యూనియన్ నాయకులు మృతుడు ఎల్ఐసి ఏజెంట్ ప్రశాంత్ కుటుంబానికి 25 వేల రూపాయలు అందజేశారు. పెద్దమందడి మండలం జంగమయ్య పల్లె గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ ప్రశాంత్ ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మృతి చెందిన జరిగింది విషయం తెలుసుకున్న వనపర్తి బ్రాంచ్ లియాఫి యూనియన్ నాయకులు మృతుడు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా లియాఫి వనపర్తి బ్రాంచ్ అధ్యక్షులు మన్యం మాట్లాడుతూ లియాఫిలో సభ్యత్వం ఉన్నందున విజన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లి మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు లియాఫి యూనియన్ నాయకులకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి బ్రాంచ్ జోనల్ నాయకులు మరియు డివిజన్ నాయకులు లియాఫి నాయకులు ఇందిరామన్నెం, కృష్ణ, నరసింహస్వామి, నరేందర్ రెడ్డి,డిఓ గోవిందు నాయక్, బాలిశ్వర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,నరోత్తం రెడ్డి,రాముడు,పెంచికలపాడు కృష్ణ, ఆర్.జే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న తల్లాడ బస్టాండ్



**తల్లాడ, జూలై 19 (నిఘా న్యూస్):** తల్లాడ బస్టాండ్ చెరువును తలపిస్తుంది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు రావడంతో బస్టాండ్ లో వర్షపు నీరు నిలిచి చెరువులను తలపిస్తుంది. తల్లాడ పట్టణంలోని ప్రధాన రహదారుల పక్కనున్న వర్షపు నీరు అంతా బస్టాండ్ లోకి రావడంతో బస్టాండ్ ప్రాంతం నీటితో నిండిపోయింది. పల్లపు ప్రాంతంలో ఉన్న బస్టాండ్ కు మరమ్మతులు చేయడంలో ఆర్టీసీ అధికారులు విఫలమవుతున్నారు. గత కొన్ని ఏళ్ళ నుండి ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ వాటికి మరమ్మతులు చేసిన దాఖలాలు లేవు. దీంతో ప్రయాణికులు అగచాట్లు పడుతున్నారు. బస్టాండ్ లోకి వెళ్లాలంటేనే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా బస్సులు వచ్చేటప్పుడు, పోయేటప్పుడు టైర్ల వెంట నీరు ప్రయాణికులపై పడిన సందర్భాలు అనేకు ఉన్నాయి. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో దోమలు వృద్ధి చెంది ప్రయాణికులకు తీవ్ర అనారోగ్యాలు పాలయ్యే విధంగా చేస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారుల స్పందించి తల్లాడ బస్టాండుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



**వలిగొండ, జూలై 19 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల పాఠశాల నుండి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు. ఆలకుంట్ల శ్రీనివాస్ వరమ్మ. వై వి ఎన్. రెడ్డి. వి మాధవి. వీరికి సాధారణంగా బదిలీ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా స్కూల్ హెచ్ఎం జి బుగ్గారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జ్ఞాపకార్థం టీచర్లకు మెమొంట్ అందజేసి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపినారు. సుంకి శాల పాఠశాలకు బదిలీపై వచ్చిన టీచర్లు, ఇద్దరు అయాజ్ అహ్మద్. పి శ్రీను వీరికి హెచ్ ఎంజి. బుగ్గ రెడ్డి సాధారణంగా ఆహ్వానం పలికినారు. బదిలీపై వెళ్లిన టీచర్లు వారి అనుభవము విద్యార్థులతో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మొగిలి పాక నరసింహ పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏటీఎం కార్డు తస్కరించిన నిందితుల అరెస్ట్




**ఉప్పల్, జూలై 19 (నిఘా న్యూస్):** ఓ వృద్ధుడి దృష్టి మళ్లించి ఏటీఎం కార్డు తస్కరించి డబ్బులు డ్రా చేసినా ఇద్దరు నిందితులను ఉప్పల్ పోలీస్ అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఉప్పల్ కళ్యాణ్ పురి నివసించే ధరావత్ రామకోటి (58)ప్రభుత్వ ఉద్యోగి,ఉదయం ఇంటి నుండి బయలు దేరినప్పుడు ముగ్గురు వ్యక్తులుదృష్టి మళ్లించి మాయమాటలు చెప్పి అతని వద్ద ఏటీఎం కార్డు సత్కరించారు. ప్రశాంత్ నగర్ ఎస్ బిఐ ఏటీఎంలో 80 వేలు రూపాయలు డ్రా చేశారు. అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ రఘు రాముడు అనుమానాస్పదంగా ఉన్న ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే రామకోటి ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. అదుపులోకి మల్కాజిగిరి చెందిన ప్రైవేటు ఉద్యోగి కుదుముల సాయి కిరణ్ అలియాస్ బుల్లెట్ సాయి(26), బోడుప్పల్ బాలాజీ హిల్స్ చెందిన జల్లాపూర్ సాయికిరణ్ (23) విచారించగా నేరం అంగీకరించారు.వారి వద్ద నుంచి పదివేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు. మరో వ్యక్తి ఫరర్ లో ఉండగా బిఎస్ఎన్ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నాను.

## పేద విద్యార్థి ఉన్నత విద్యకు చేయూత



**ఖమ్మం, జూలై 19 (నిఘా న్యూస్):** ఉన్నతవిద్య కోసం తపన పడుతున్న నిరుపేద విద్యార్థికి పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా నిలిచింది.మహబూబాబాద్ జిల్లాలోని గార్లకు చెందిన అడారి వినయ్ కోల్ కత్తా నిట్ లో మూడవ సంవత్సరం చదవించటానికి విద్యార్థి తల్లి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ట్రస్ట్ ఛైర్మెన్ పరిశ పుల్లయ్య విద్యార్థికి ఆర్థిక చేయూత ఇవ్వాలని నిర్ణయించారు. శుక్రవారం ట్రస్ట్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 20 వేల చెక్కు తన మనుమరాలు కుంచకూరి పోష్యసాయి చేతులమీదుగా అందించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మెన్ పరిశ పుల్లయ్య, పరిశ ఝాన్సీ కుమారి, అంగన్వాడీ ఉపాధ్యాయులు లక్ష్మీ ,శ్రీ లక్ష్మి పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి సన్మానం



**ముస్తాబాద్, జూలై 19 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు పదోన్నతి పొందిన సందర్భంగా గ్రామానికి చెందిన సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్ జెల్ల వెంకటస్వామి వారిని సన్మానించారు. ఎస్.ఏ (ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్)గా పదోన్నతి పొంది ముస్తాబాద్ జిల్లా పరిషత్ గర్ల్స్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన అంకం రాజశేఖర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం, మాజీ ఎస్ఎంసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాణి. ప్రైమరీపాఠశాల ఉపాధ్యాయ బృందం, శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజకుమార్, చారి, రవీందర్ రెడ్డి, బాలకిషన్, శ్రీనివాస్ రాములు, సత్యనారాయణ, అనిత, స్వరూప, శారద ఉమారాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన మేడ్చల్ కిష్టాపూర్ రోడ్



**మేడ్చల్, జూలై 19 (నిఘా న్యూస్):** మేడ్చల్ నుండి కిష్టాపూర్ కు వెళ్లే రోడ్ అంతా కూడా గుంతల మయంగా మారడంతో అక్కడక్కడ తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. కానీ వర్షాకాలం కావడంతో ఆ మరమ్మత్తులు మళ్లీ తిరిగి గుంతలుగా మారాయి. ఇదే రోడ్డులో ఇటీవల రోడ్డును తవ్వి మరమ్మతులు చేసేందుకు ఓవైపు సిమెంట్ రోడ్ వేసి మరోవైపు తవ్విన రోడ్డును అలాగే వదిలివేయడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. మేడ్చల్ నుండి వెళ్లే వాహనాలు కిష్టాపూర్ నుండి వచ్చే వాహనాలు మరమ్మతులు చేసిన రోడ్డుపై ఎదురెదురుగా వెళ్ళటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని కావున నిర్లక్ష్యంగా తవ్వి వదిలేసిన రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. వర్షాకాలం కావడంతో వర్షపు నీరు నిండి రోడంతా చెరువుగా మారడంతో వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారుతుందని వాపోయారు. అధికారులు ఇకనైనా ఈ రోడ్డుపై దృష్టి సారించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

# చెవిరెడ్డి రాజకీయ జీవితం సమాప్తం

- చెవిరెడ్డి కుంభకోణాలను వారానికి ఒక ఎపిసోడ్ లా వెల్లడిస్తాను
- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతి, జూలై 19 (నిఘా న్యూస్):** నాపై నిందలు వేస్తే ఊరుకుంటానేమో కానీ నా కార్యకర్తపై నిందలు వేస్తే సహించను. నీతో చేయి కలిపి నీ అవినీతిలో భాగస్వాములైన అధికారులు ఇప్పుడు బాధపడుతున్నారు. గత 10 సంవత్సరాలలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని చేసిన అవినీతి బాగోతాల చిట్టాను ఓ వారంలో బహిర్గతం చేస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ చెవిరెడ్డి లాగా అడ్డదారులు తొక్కి,కాళ్లు పట్టుకొని, ఎదగలేదని ఇక మీదట కూడా వైసీపీ వాళ్ళతో కలవనని స్పష్టం చేశారు.వైసిపితో కలిసినట్లు తెలిస్తే తన ఇంట్లో వారే తనను వేలేస్తారని స్పష్టం చేశారు. తనను గెలిపించిన టిడిపి కార్యకర్తల జోలికొస్తే వదలనని హెచ్చరించారు. గత ఐదేళ్లలో నాలుగు పదవులను అడ్డుపెట్టుకొని, తిరుమల శ్రీవారి దర్శనాల కుంభకోణంలో సంపాదించిన భారీ మొత్తాన్ని, దాని వెనుక ఉన్న బాధితుల, బలి కానున్న అధికారుల లిస్టును బహిర్గతం చేస్తానన్నారు. నిన్నటి వరకు వీటిని బయట పెడితే అధికారులు బలైయిపోతారని ఆలోచనతో నేడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం నాపై చేసిన తప్పుడు ఆరోపణలను సహించలేక, జీర్ణించుకోలేక తిరుపతి ప్రెస్ క్లబ్ లో సాయంత్రం తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు.తన గురించి మాట్లాడి ఉంటే పట్టించుకోని ఉండేవాడిని కాదని,ఆ కార్యకర్తలపై నిందలు వేస్తే సహించనని ఐడియా ముకుంగా తెలిపారు.తాను తన క్వారీలు, ఇండస్ట్రీలలో కరెంట్ బిల్లులు 35 లక్షల వరకు కట్టానన్నారు. ఈ పరిశ్రమలు మూసివేసినా కూడా మినిమం బిల్ నెలకు 56 వేలు కట్టేవాడినని తెలియజేశారు. తాను ప్రభుత్వానికి బాకీ అంటూ ఏమీ లేదన్నారు. తన ఇంట్లో బంగారం తాకట్టు పెట్టి నా ఇండస్ట్రీస్ ని నడిపానే గాని అవినీతి చేయలేదన్నారు. పెద్ద పెద్ద రౌడీ లను చూశానని చెవిరెడ్డి బెదిరింపులకు తాను భయపడనన్నారు. తిరుమల శ్రీవారి దర్శనాల కుంభకోణం, తుడా నిధుల దుర్వినియోగం ఇతరత్రా ప్రభుత్వ ధన దోపిడీ కుంభకోణాలపై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి జైలు జీవితం ఖాయమన్నారు. తాను న్యాయపరంగానే పోరాడుతానని స్పష్టం చేశారు. వైసీపీలోని చెవిరెడ్డి కార్యకర్తలే తనను గెలిపించారన్నారు. ఇక చెవిరెడ్డి రాజకీయ జీవితం సమాప్తమన్నారు. చెవిరెడ్డి అక్రమ భాగోతాలను ఒక్కొక్కటిగా బయటపెడతానని పులివర్తి నాని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనుకున్నాను. ఇప్పటివరకు నావల్ల కానీ నా కుటుంబ సభ్యుల వల్ల గాని ఎవరైనా బాధపడి నష్టపోయి ఉంటే చెప్పాలని అన్నారు. ఇప్పటివరకు అధికారులను ఎవరిని ఇబ్బంది పెట్టలేదని ఆ మనస్తత్వం నాది కాదని ప్రతి ఒక్కరిని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని కోరానే కానీ ఎవరిని బెదిరింపులకు పాల్పడలేదని ఆయన తెలిపారు.

## పారిశుద్ధ్యం తీరును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**మేడ్చల్, జులై 19 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలోని ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి సూచించారు.సీజనల్ వ్యాధులైన డెంగ్యూ,మలేరియా ఇతర వ్యాధుల ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రాంచందర్, శ్రీనివాస్,బిక్షపతి పాల్గొన్నారు.

## చాపల కోసం వెళ్ళిన యువకుడి గల్లంతు



**మేడ్చల్, జులై 19 (నిఘా న్యూస్):** చాపలు పట్టడానికి వెళ్ళిన యువకుడు గల్లంతయిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన ఎర్రోళ్ల మల్లేష్ ముదిరాజ్ కుమారుడు ఎర్రోళ్ల సంతోష్ (29),మేకల నరేష్ అనే ఇద్దరు యువకులు కలసి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో గ్రామ పరిధిలోని చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లారు.చాపలు పట్టే క్రమంలో ఎర్రోళ్ల సంతోష్ గల్లంతయ్యాడు.కాగా సమాచారం అందుకున్న గ్రామస్తులు,కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టినప్పటికి ఫలితం లభించలేదు.

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

### కరపత్రం విడుదల చేసిన బీసీ విద్యార్థి సంఘం నేతలు



**భువనగిరి, జూలై 19 (నిఘా న్యూస్):** వచ్చే నెల ఆగస్టు 5,6న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరిలోని కాలేజీలు హాస్టల్స్ విజిట్ చేసి అనంతరం ఉమెన్స్ కాలేజ్ వద్ద విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి లక్షలాదిమందిగా తరలిరావాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బడ్జెట్లో బీసీలకు 5 లక్షల కోట్లు కేటాయించాలని బీసీలంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నాయి. ఈ ప్రభుత్వాలు దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42శాతం రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు. బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తాం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు. బీసీ బిల్లుకు మద్దతు తెలపక పోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు వట్టెం మధు, చిన్నం సాగర్,పబ్బాల ఎలీషా, మనీషా రెడ్డి, శాలిని నాయక్, మాధురి, సంగీత మౌనిక గౌడ్, వసుందరి,ప్రత్యూష,మానస, సునీత తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ / తెలంగాణ సెయిలర్ గోవర్ధన్‌కు స్వర్ణం ఖాయం



**హైదరాబాద్, జూలై 19 (నిఘా న్యూస్):** 15వ మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్లు గోవర్ధన్ పల్లార, దీక్షిత కొమరవెల్లి, ఒడిశాకు చెందిన అలియా సబ్రీన్‌లు శనివారం జరిగిన పోటీల్లో సత్తా చాటారు. అండర్-16 ఆప్టిమిస్ట్ ఫ్లీట్ విభాగంలో గోవర్ధన్ మరో రేసు మిగిలుండగానే స్వర్ణం, మాన్‌సూన్ రెగట్టా ట్రోఫీని ఖాయం చేసుకున్నాడు. తొమ్మిది పాయింట్ల స్పష్టమైన ఆధిక్యంలో ఉన్న అతను రేపు, శనివారం జరిగే చివరి రేసులోనూ విజయం సాధిస్తే ఎస్‌హెచ్ బాబు స్మారక ట్రోఫీని కూడా గెలిచి డబుల్ ధమాకా మోగించనున్నాడు. దీక్షితకు రజతం ఖాయం అవ్వగా తెలంగాణకే చెందిన రిజ్వాన్ మొహమ్మద్ అనూహ్యంగా ముందుకొచ్చి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. అండర్-18 అంతర్జాతీయ 420 మిక్స్‌డ్ డబుల్స్ లో తనుజా కామేశ్వర్-గణేష్ పీర్కట్ల, వైష్ణవి వీరవంశం-శ్రవణ్ కత్రావత్ చెరో 14 పాయింట్లతో స్వర్ణం, రజతం కోసం పోటాపోటీగా తలపడుతున్నారు. అండర్-18 ఐఎల్‌సీఏ సింగల్ హ్యాండర్లో తెలంగాణకు చెందిన మాన్యరెడ్డి మూడో స్థానంలో నిలిచింది.

## రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారిని నిర్మించండి




**వలిగొండ, జూలై 19 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ చెరువు కట్ట నుండి రైల్వే స్టేషన్ కు వెళ్ళు రోడ్డు కు సిసి రోడ్డు మంజూరు చేసి వెంటనే నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాటలో భాగంగా వలిగొండ చెరువు కట్ట నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే గుంతల మయమైన మట్టి రోడ్డును సిపిఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి కూర శ్రీనివాస్ లు మాట్లాడుతూ నిత్యం వందలాది మంది వలిగొండ పట్టణానికి చెందిన రైతులు తమ పంట పోలాలకు వెళ్లడానికి, లింగరాజు పల్లి గ్రామానికి చెందిన ప్రయాణికులు ప్రయాణం చేయడానికి ధాన్యం మార్కెట్లోకి తీసుకు రావడానికి అనువుగా ఉన్న ఈమట్టి రోడ్డు పూర్తిగా గుంతల మయమై రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం స్థానిక భువనగిరి ఎమ్మెల్యే వెంటనే స్పందించి సీసీ రోడ్డును మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా వలిగొండ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహా, నాయకులు కొండూరు సత్తయ్య,ఎండి షహీద్, రైతులు మైసోళ్ల కిష్టయ్య,రవి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### తెలంగాణ రాష్ట్ర సీ.ఎం రేవంత్ రెడ్డి



**పాలకుర్తి, జూలై 19 (నిఘా న్యూస్):** తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి.వి.అర్ శర్మ ,జనరల్ సెక్రెటరీ ఆనంద్ శర్మ లు రాష్ట్ర ముఖ్యమంత్రిని వారి నివాసంలో కలిసి అర్చక ఉద్యోగుల సమస్యలు విన్నవించారు.దేవాదాయధర్మాదాయ శాఖ తెలంగాణలో అర్చకుల బదిలీలు చెయ్యకూడదని దేవాదాయ చట్టం, ఆగమాలు మాత్రమే కాకుండా స్థానికంగా ప్రతి దేవాలయంలో ఆచారాలు, పద్ధతులు ఉంటాయని భగవంతునికి భక్తునికి అనుసందానకర్థలు అర్చకులు. ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారు కాబట్టి బదిలీలు చెయ్యకూడదని ముఖ్యమంత్రి సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ శేషాద్రి కి ఆదేశాలు ఇచ్చారు.దేవాదాయ శాఖలో ఐదు సంవత్సరాలకు పైన పనీ చేస్తున్న అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యడం,ఒకే శాఖ ఒకే వేతన విధానం లో భాగంగా అర్చక ఉద్యోగులకు ఈ ఏ ఎఫ్ ద్వారా వేతనాలు అందించడం,65 సంవత్సరాలు సేవలందించి న అర్చకులకు,61 సంవత్సరాలు సేవలు చేసిన సిబ్బందికి ప్రస్తుతం 2 లక్షల రూపాయలు మాత్రమే పదవి విరమణ సందర్భంగా దేవాదాయ శాఖ చెల్లిస్తుంది.కనీస పెంక్షన్ అమలు చెయ్యాలని,దేవాదాయ శాఖ సంబంధించిన బూముల రక్షణకు రాష్ట్ర స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చెయ్యాలని దేవాలయ సిబ్బంది కి ఈఓ ల ప్రమోషన్స్ త్వరితగతిన చేపట్టాలని కోరడం జరిగింది.అర్చక ఉద్యోగులకు కూడా ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి హెల్త్ కార్డులు అందచేయాలని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన సందర్భంగా డి.వి ఆర్ శర్మ, అనంద్ శర్మ లు దైవ ప్రసాదాన్ని, శేషవస్త్రలు అందచేసి ఆశీర్వచనం చేసి ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**పాలకుర్తి, జూలై 19 (నిఘా న్యూస్):** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బమ్మెర గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య (52) (దయన్న దివ్యాంగుల జిల్లా ఉపాధ్యక్షులు) ఇటీవల అకస్మికతంగా గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే టీఎస్ కే తండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలు నాయక్ తల్లి ధరవత్ మంగమ్మ(75) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మాజీ పాలకుర్తి జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు వారి వెంట మాచర్ల ఎల్లయ్య భారత రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి రంగినేని సత్యనారాయణ బిఆర్ఎస్ మండల సహాయ కార్యదర్శి ఎన్నకూస యాకయ్య మండల రైతు ప్రచార కార్యదర్శి రావుల సత్యనారాయణ దయన్న దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు దిండిగాల వెంకన్న దయన్న దివ్యాంగుల జిల్లా నాయకులు మడికుంట్ల స్వామీ దయన్న దివ్యాంగుల మండల అధ్యక్షులు గుమ్మడిరి మధు, బీరెల్లి నర్సయ్య బొంకూరి ఉప్పలయ్య, శివరాత్రి వెంకటేష్ వాసు నాయక్ టి ఎస్ కే గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ం

## గోధుమల కోటా కేటాయింపులో ఏఎస్ఓ వివక్షత

### అసహనం వ్యక్తం చేస్తున్న రేషన్ డీలర్లు

**ఉప్పల్, జూలై 19 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ పౌరసరఫరాల సహాయ అధికారి (ఏ ఎస్ ఓ) రేషన్ డీలర్లకు గోధుమల వివక్షత ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. డీలర్లు ఈ విషయంలో ఆహ్వానం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ డీలర్లకు గోధుమల కోటాను పూర్తిస్థాయిలో కేటాయింపు చేయకపోవడంతో లబ్ధిదారులతో ఇబ్బందులు తప్పడం లేదు. రేషన్ డీలర్ కు 30 క్వింటాళ్ల గోధుమ ల కోటాను కేటాయించాల్సి ఉండగా మొదటి విడతగా 15 క్వింటాళ్లు కేటాయిస్తుండగా, రెండో విడత 6 క్వింటాళ్లు మాత్రమే కేటాయిస్తున్నారు. దీంతో ఆ డీలర్ 9 క్వింటాళ్ల గోధుమ కేటాయింపు జరగడం లేదు.దీంతో డీలర్లు ఏం చేయాలో తోచక లబ్ధిదారులతో చివాట్లు పడుతున్నారు. అదేవిధంగా 15 క్వింటాళ్లు గోధుమలు కేటాయించే డీలర్లకు మొదటి విడతగా ఏకంగా 15 క్వింటాళ్లు ఏఎస్ఓ కోటాను కేటాయిస్తూ, రెండో విడతలో 6 క్వింటాళ్ల గోధుమలు అదనంగా కోటా కేటాయింపుపై రేషన్ డీలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ ఎస్ ఓ ను ప్రశ్నించలేక మిన్న కుండిపోతున్నారు. పౌరసరఫరాల ఉన్నతాధికారులు ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డీలర్లు డిమాండ్ చేశారు.

# ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జి పై నూతన బ్రిడ్జి నిర్మించాలి




### సిపిఎం పోరుబాటలో డిమాండ్

**వలిగొండ, జూలై 19 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వకు అనుసంధానంగా ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటుకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించగా వర్కట్ పల్లి నుండి పొద్దుటూరు కు వెళ్లే లింకు రోడ్డులో ప్రమాదకరంగా మారిన బ్రిడ్జిపై నూతన బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు మార్గం ద్వారా నిత్యం పొద్దుటూరు, వర్కట్ పల్లి గ్రామాల ప్రజలతో పాటు వందలాది మంది రైతాంగం తమ పంట పొలాలకు వెళుతుంటారని ధర్మారెడ్డి పల్లి కాలువకు చెందిన బ్రిడ్జి ప్రమాదకరంగా మారిందని ఒకవైపు గోడ మొత్తం కూలిపోయి దీని మీదుగా ప్రయాణం చేసేవారు ఎప్పుడు కాలువలో పడిపోతారో తెలియని పరిస్థితి వస్తుందని వారు ఆందోళన వ్యక్తపరిచారు. అనేకమంది రైతులు తమ ధాన్యాన్ని ఈ బ్రిడ్జి ద్వారా తీసుకుపోవడానికి రాకపోకలు సాగిస్తారని ఎలాంటి ప్రమాదం జరగక ముందుకే ముందస్తుగా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాము కాటుకు కుక్క కాటుకు వైద్యం అందక చౌటుప్పల్ భువనగిరి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, అనేకమంది రైతులు పంట పొలాల్లో పాముకాటుకు ఈ మధ్యన గురై తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని వెంటనే వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని, అదే విధంగా హాస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, చేగురి నరసింహా, రొండి మల్లేశం, గోగు కిష్టయ్య, చేగురి రాములు, రైతులు మీసాల మల్లయ్య, ఏర్పుల అశోక్, మీసాల రవీందర్, రొండి ఐలయ్య, బంగారు నర్సింహా, పల్లెర్ల శ్రీకాంత్, మీసాల శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో ఎస్సైల బదిలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన కమీషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్, జూలై 19 (నిఘా న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 11 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ శుక్రవారం రోజున కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఉత్తర్వులు జారీ చేసారు. ఈ ఉత్తర్వుల ప్రకారం టాస్క్ ఫోర్స్ లో పనిచేస్తున్న ఎస్.శ్రీధర్ ను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు, కమీషనరేట్ ఆఫీస్ నందు పనిచేస్తున్న జి.అనూష ను చొప్పదండి ఎస్సైగా, చొప్పదండి ఎస్సై గా పనిచేస్తున్న ఉపేంద్రాచారి ని కరీంనగర్ ట్రాఫిక్ విభాగానికి, కమీషనరేట్ ఆఫీస్ నందు పనిచేస్తున్న యూనస్ అహ్మద్ అలీ ని హుజురాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కు, కమీషనరేట్ ఆఫీస్ నందు పనిచేస్తున్న టి.వివేక్ ను జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు, కరీంనగర్ ట్రాఫిక్ లో పనిచేస్తున్న డి. చంద్రశేఖర్ ను కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు, కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పి. అభిలాష్ ను కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు, జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్.రాజేష్ ను వి.ఆర్.కరీంనగర్ కు, కమీషనరేట్ ఆఫీస్ నందు పనిచేస్తున్న ఎన్. శ్రీనివాస్ ను కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్‌కు, హుజురాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న జి.సాంబయ్యను సీసీఎస్ పోలీస్ స్టేషన్ కు కరీంనగర్ వి.ఆర్.లో వున్న ఎస్.హనుమంతరావును పోలీస్ కంట్రోల్ రూమ్ కు బదిలీ చేశారు.



## సమాజాన్ని కలిపి ఉంచేదే నిజమైన ధర్మం

- అన్నాదిగా ఆచరణలో ఉన్నదే సనాతన ధర్మం
- రాంపురంలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు
- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి

**ప్యాపిలి/రాంపురం, జూలై 19 (నిఘా న్యూస్):** సృష్టి ఆరంభం నుండి ఏ ధర్మం ఆచరణలోకి వస్తుందో అదే సనాతన ధర్మమని, సమాజాన్ని అంతటినీ కలిపి ఉంచేదే ధర్మమని మన మహర్షులు ఆచరించి మనకు అందించిన ఈ ధర్మమే శ్రేష్ఠమైన దర్మమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. ప్యాపిలి మండలం, రాంపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు సనాతన ధర్మాన్ని గురించి వివరించారు. గత నాలుగు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై డాక్టర్ దేవి దయానంద్ సింగ్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. గోపూజ, కుంకుమార్చనలు అర్చకులు లింగేశ్వర, కంచి రాంప్రతాప్ భక్తులందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప మండలాద్యక్షులు సుంకర నాగేశ్వరరావు, ఎస్.నాగిరెడ్డి, కృష్ణమూర్తి, ఆదినారాయణ, మనోహర్, నరేశ్, ఓబుల రెడ్డి, శ్రీనివాసులు, రంగన్న రమేశ్, జయరంగయ్య, నాగభూషణంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ మహా ప్రసాదం ఏర్పాటు చేశారు.

## లష్కరు బోనాలకు రండి

### కెసిఆర్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్, జూలై 19 (నిఘా న్యూస్):** ఈ నెల 21వ తేదిన జరిగే సికింద్రాబాద్ బోనాలు వేడుకల్లో పాల్గొనాలని బీఆర్ఎస్ అధినేత, మాజి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు ఆహ్వానించారు. ఈ శుక్రవారం ఆయన ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్ ను కలిసి ఆహ్వానించారు. చాలా సంవత్సరాలుగా సికింద్రాబాద్ బోనాలు వేడుకల్లో పాల్గొని మోండా మార్కెట్ లోని పద్మారావు నివాసంలో విందుకు కెసిఆర్ హాజరు కావడం రివాజుగా వస్తోంది. అదే క్రమంలో కెసిఆర్ ను పద్మారావు కలిసి బోనాలు వేడుకలకు, తన నివాసంలో విందుకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పద్మారావుతో పాటు ఆయన కుమారులు పాల్గొన్నారుత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు ఆహ్వానించారు. ఈ శుక్రవారం ఆయన ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్ ను కలిసి ఆహ్వానించారు. చాలా సంవత్సరాలుగా సికింద్రాబాద్ బోనాల వేడుకల్లో పాల్గొని మోండా మార్కెట్ లోని పద్మారావు నివాసంలో విందుకు కెసిఆర్ హాజరు కావడం రివాజుగా వస్తోంది. అదే క్రమంలో కెసిఆర్ ను పద్మారావు కలిసి బోనాలు వేడుకలకు, తన నివాసంలో విందుకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పద్మారావుతో పాటు ఆయన కుమారులు పాల్గొన్నారు.


## అండర్-16 క్రికెట్ లో పాల్గొనేందుకు ఆహ్వానం




**ఉప్పల్, జూలై 19 (నిఘా న్యూస్):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఆధ్వర్యంలో నిర్వహించే అండర్–16 స్కూల్, జూనియర్ కాలేజీ క్రికెట్ టోర్నమెంట్ 2024–25లో పాల్గొనాలని ఆసక్తి ఉన్న వారి నుంచి ఎంట్రీలను ఆహ్వానిస్తున్నారు. రూ.1000 ఫీజు చెల్లించి జట్టు పేరు రిజిస్టర్ చేసుకోవాలి. ఎంట్రీలను సమర్పించడానికి చివరి తేదీ జులై 20, 2024గా పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్ సైట్:– https://www.hycricket.org ని పరిశీలించాలని సూచించారు.

## 180మంది విద్యార్థులకు ఒకే ఒక్క టీచర్

**నారాయణపేట, జూలై 19 (నిఘా న్యూస్):** విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి. ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని విద్యా శాఖ డైరెక్టర్ ఈ.వి.నరసింహారెడ్డి సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం మాగనూరు మండలంలోని మందిపల్లి పాఠశాలను అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరులతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ పాఠశాలలో 180మంది విద్యార్థులకు ఒకే ఒక్క టీచర్ ఉన్నారని, విద్యాబోధన కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు ఆయనకు వివరించారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులను కేటాయించాలని వారు కోరారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తిమ్మప్ప పదోన్నతితో బదిలిపై వెళ్లారని, ఆయనను తిరిగి ఇక్కడే ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. విద్యా శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ ఏడవ తరగతి వరకు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలని డిఈఓ, ఏఎంఓ లకు సూచించారు.



## దేవాలయ సభ్యత్వం కావాలంటే...

# ఐదు వేలు జమ చేసుకోండి

- అంబర్ పేట దేవస్థాన సేవా సమితి సభ్యత్వ రుసుముపై రగడ
- కొత్త సభ్యత్వానికి ఐదు వేలు • గతంలో వంద రూపాయలు మాత్రమే
- సభ్యత్వానికి భారీ మొత్తంలో రుసుము విధించడంపై సర్వత్రా నిరసన



**అంబర్‌పేట్, జూలై 19(నిఘా న్యూస్):** అంబర్ పేట దేవస్థాన సేవా సమితికి సంబంధించిన కొత్త సభ్యత్వం తీసుకునే వారు రూ.5వేలు చెల్లించాలనే నిబంధనపై సర్వత్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. గత కొన్నేళ్లుగా దేవస్థాన సేవాసమితికి సంబంధించిన కొత్త సభ్యత్వాన్ని నిలిపివేశారు. ఇప్పటివరకు ఉన్న సభ్యులే ప్రతి మూడేళ్లకోసారి జరిగే దేవస్థాన సేవాసమితి ఎన్నికల్లో రహస్య బ్యాలెట్ పద్ధతిన కొత్త కమిటీని ఎన్నుకుంటూ వచ్చారు. దాదాపు 8ఏళ్ల క్రితం దేవస్థాన సేవాసమితికి కొత్త సభ్యత్వాన్ని ఇవ్వాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. అంబర్ పేట గ్రామానికి చెందిన యువకులు తమకు సభ్యత్వాన్ని ఇవ్వాలని ప్రతిసారి మూడేళ్లకోసారి జరిగే ఎన్నికలు, బోనాలు, దసరా పండగల సందర్భంగా జరిగే దేవస్థాన సేవా సమితి సర్వసభ్య సమావేశంలో డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు సభ్యత్వాన్ని ఇస్తామని పోటీ చేసే ప్యానల్ హామీలు గుప్పించి తీరా తాము ఎన్నికయ్యాక కొత్త సభ్యత్వం విషయాన్ని దాటవేస్తూ వచ్చాయి. గత 2023 మార్చ్ 26వ తేదీన దేవస్థాన సేవాసమితికి జరిగిన ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించిన త్రిశూలం ప్యానెల్ సైతం కొత్త సభ్యత్వంపై హామీ ఇచ్చింది. అయితే ఈ కమిటీ ఎన్నికై 15 నెలలు గడుస్తున్న సభ్యత్వంపై ఇచ్చిన హామీ నెరవేర్చలేదనే ఆరోపణలు వచ్చాయి. అయితే కొత్త సభ్యత్వంపై ఒత్తిడి పెరగడంతో చివరకు స్పందించిన కమిటీ ముందుగా చనిపోయిన సభ్యుడి కుమారులలో ఒక్కరికి సభ్యత్వం ఇవ్వాలని ముందుకు వచ్చింది. అంబర్ పేట గ్రామానికి చెందిన అర్హులైన వారందరికీ సభ్యత్వాన్ని ఇస్తామని చెప్పిన దేవస్థాన సేవా సమితి మాట తప్పి కేవలం చనిపోయిన సభ్యుడి కుమారుడికి మాత్రమే సభ్యత్వం ఇవ్వడంపై నిరసనలు వెల్లువెత్తాయి. దీనిపై అంబర్‌పేట గ్రామ పెద్దలు సైతం స్పందించి యువకులకు కొత్త సభ్యత్వాన్ని ఇవ్వాలని దేవస్థాన సేవా సమితి పై ఒత్తిడి పెంచినట్లు తెలిసింది. చివరకు గ్రామ పెద్దల సూచనల మేరకు దేవస్థాన సేవాసమితి కొత్త సభ్యత్వం ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈనెల 21 వ తేదీ రోజు ఆదివారం ఉదయం స్థానిక గౌడ సంఘంలో జరిగే సర్వసభ్య సమావేశంలో ఈ విషయాన్ని కమిటీ వెల్లడించనున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మొదటిసారి 1997లో దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడిగా శాతం శంకరయ్య ఉన్న సమయంలో, 2003లో అధ్యక్షుడిగా మాజీ కార్పొరేటర్ గోవింద గిరి ప్రాతినిధ్యం వహించిన సమయంలో కొత్త సభ్యత్వాన్ని ఇచ్చినట్లు అంబర్ పేట గ్రామస్తులు తెలిపారు. 1997లో 512 మందికి, 2003లో 397 మందికి కొత్త సభ్యత్వం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆ సమయంలో కొత్త సభ్యత్వం తీసుకున్న ఒక్కో సభ్యుడి నుండి వంద రూపాయల రుసుం మాత్రమే కమిటీ తీసుకుందని వారు గుర్తు చేశారు. అయితే ఇప్పుడు దేవస్థాన సేవా సమితికి సంబంధించి కొత్త సభ్యత్వం తీసుకునే వారు ఒక్కొక్కరు రూ.5 వేల రూపాయలు చెల్లించాలని నిబంధన విధించారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి 100నుంచి 5 వేలకు సభ్యత్వ రుసుంను పెంచడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చనిపోయిన సభ్యుడి కుమారుడికి, పని పాట వాళ్లకు ఉచితంగా సభ్యత్వం ఇవ్వాల్సి ఉండగా, కమిటీ ఒక్కొక్కరి నుండి వెయ్యి రూపాయలు వసూలు చేస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంబర్ పేట దేవస్థాన సభ్యత్వ రుసుం విషయంలో పునరాలోచించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గ్రూప్ 2 పరీక్షల వాయిదా పట్ల హర్షం

### డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన లోకేష్ యాదవ్



**హైదరాబాద్, జూలై 19 (నిఘా న్యూస్):** గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్కకు టిపిసిసి అడ్వైజరీ కమిటీ మెంబర్ డాక్టర్ గంగదేవుల లోకేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టితో భేటీ కై సచివాలయానికి తరలి వెళ్లిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు. గ్రూప్ 2 అభ్యర్థులతో డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్ తో కలిసి దాదాపు రెండు గంటలకు పైగా చర్చలు జరిపారు. గ్రూప్2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. డిసెంబర్ చివరి వారంలో నిర్వహణకు సాధ్యా సాధ్యులపై అధికారులతో చర్చిస్తాం అని తెలిపారు. నిరుద్యోగుల కోరిక మేరకు డిసెంబర్ చివరివారానికి గ్రూప్ 2పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలించాలంటూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థులు లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం, డిప్యూటీ సీఎంలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతోనే రాష్ట్ర పాలన కొనసాగుతుంది

### ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**తాండూరు, జూలై 19 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించే నిధులతోనే రాష్ట్ర పాలన కొనసాగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం దివాళా తీసి అప్పుల తెలంగాణగా రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత వాగ్దానాల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మోసపూరిత వాగ్దానాలను ప్రకటించి ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. తాండూరు పట్టణ కేంద్రంలోని సాయిపూర్ లోని తులసి గార్డెన్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పౌర సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. బిజెపి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్ సభ్యులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి గజమాలతో, పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలలో తాండూరు నియోజకవర్గం నుండి తనకు అత్యధిక మెజార్టీ ఓట్లు వేయడంతో తాండూరు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగర వేయాలని బిజెపి నాయకులతో కార్యకర్తలతో కోరారు. తాను ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజలకు భరోసా కల్పించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. బిజెపి పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నరేష్ మహారాజ్, బిజెపి పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన సభను విజయవంతం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన.. కోరుట్ల మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు



**కోరుట్ల, జూలై 19 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ ధీపా దాస్ మున్షి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం దిశగా కృషి చేస్తున్న జువ్వాడి సోదరుల సహకారంతో కోరుట్ల బల్దియా చైర్మన్,పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోరుట్లలో గత కొన్ని రోజులు గా కాంగ్రెస్ లోకి భారీగా చేరికలతో ఫుల్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే ఈ సందర్భంగా చైర్మన్ కౌన్సిలర్లు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో ఆరు గ్యారంటీల అమలు,రెండు లక్షల రుణమాఫీ అమలు,పలు విప్లవాత్మక నిర్ణయాలు,తదితర అంశాల ప్రాతిపదికగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల ప్రజల్లో వస్తున్న స్పందన వల్ల కాంగ్రెస్ తో అభివృద్ధి సాధ్యమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుల నాయకత్వంలో పని చేసేందుకు,కోరుట్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేసేందుకు,ప్రజా ప్రభుత్వ రథసారథి సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో,కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ ధీపా దాస్ మున్షి, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా,జువ్వాడి సోదరుల సమక్షంలో కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య,కోరుట్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనిల్, ఆరుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్ లు యాటం పద్మ,సజ్జు భాయ్,గంధం గంగాధర్,బద్ది సుజాత మురళి,జిందం లక్ష్మి నారాయణ,ఫర్ హాత్ బేగం,అబ్దుల్ రహిమ్ లు గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరి చేరిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో తండ్రి,కొడుకులు తప్ప ఎవరూ మిగిలేల లేరని పలువురు స్థానికంగా చర్చించుకుంటున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సింహ భాగం స్థానాల్లో కాంగ్రెస్ విజయ దుందుభి ఖాయమని ధీమా వ్యక్తం చేసారు.

## పదేళ్లలో లక్ష కోట్లు రుణమాఫీ చేశాం

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, జులై 19(నిఘా న్యూస్):** దేశ ప్రజలకు అన్నం పెట్టే అన్నా దాతలు సంతోషంగా ఉంటేనే దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేసిఆర్ పాలనలో రుణమాఫీ సక్రమంగా జరిగిందని తెలిపారు. రైతులకు ఏకకాలం లో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఏకకాలం రూ. 31 వేల కోట్లు రైతు రుణమాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పి గద్దె నెక్కారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలో మొదటి విడతరుణమాఫీ లో 35 లక్షల మంది రైతులకు 17 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ కింద చెల్లించామని తెలిపారు లక్ష లోపు రుణాల మొత్తం కేసీఆర్ హయాంలో 19 వేల కోట్లు రుణమాఫీ క్రింద పంచూతే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు వేలకోట్లకు తగ్గటం ఏమిటనిప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ హాయంలో రుణమాఫీ క్రింద రైతుల అకౌంట్లలోకి పదేళ్ల లో లక్ష కోట్ల రూపాయలు వితరణ చేయడం జరిందని పే ర్కొన్నారు. 70వేల కోట్లు రైతు బంధు పథకం కింద కేసీఆర్ అందజేశామని తెలిపారు. 30 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ కింద ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.7 వేల కోట్లు రూపాయలు ఒక లక్ష 20 వేల మంది రైతుల కుటుంబాలకు బీమా పథకం కింద చెల్లించామని పేర్కొన్నారు.3 కోట్ల టన్నుల వరీ ధాన్యాన్ని కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు పండించరని తెలిపారు. రాష్ట రైతుల ముఖాల్లో కేసీఆర్ ఆనందం పంచారని అన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పై సవితి తల్లి ప్రేమను చూపుతుందని తెలిపారు. రైతులు కాంగ్రెస్ అబద్ధాల మాటలను గ్రహిస్తూనే ఉన్నారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.రైతుల సంక్షేమం బి అర్ ఎస్ పార్టీ ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు.రాష్ట్రం మళ్ళీ బి అర్ ఎస్ పార్టీ అధికారం రానున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసాలకు కేరాఫ్ మిగిలిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారడి మాటలు ప్రజలు నమ్మడం లేదనీ పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల మొహంలోనే ఆనందం కనిపిస్తుంది తప్ప రైతుల మొహంలో లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తాత్సారం చేస్తుందని తెలిపారు.ఆరు హామీలు అమలుకు నోచుకోవడం లేదని వాటిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.త్వరలో కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు నిలదియనున్నారని పేర్కొన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## పెద్దవాగు ప్రాజెక్టుకు గండి



**అశ్వారావుపేట, జూలై 19 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండల పరిధిలోని పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరద నీరు పోటెత్తింది. అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టుకు ఉన్న మూడు గేట్లు ఎత్తారు. అయినప్పటికీ వరద ఉధృతికి కట్ట తెగిపోయింది. ప్రాజెక్టులోని నీరు మొత్తం దిగువకు వెళ్ళిపోయింది. రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది.

## ముదిరాజ్ లను బీసీ- ఏ లో చేర్చాలి

### గోడ పత్రిక విడుదల చేసిన ముదిరాజ్ మహాసభ నాయకులు

**పెబ్బేరు, జూలై 19 (నిఘా న్యూస్):** ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ– ఏ లో చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ పెబ్బేరు మండల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అలాగే బీసీ డి,నుంచి బీసీ ఏ,లోకి మార్చాలని గోడ పత్రిక విడుదల చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడారు. మత్స్య సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ పదవి ముదిరాజ్ లకే ఇవ్వాలని అన్నారు. మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ముదిరాజ్ లను బీసీ డి,నుంచి బిసి ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com